ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 16 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 30 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కట్నం కేసులపై పార్లమెంటే చట్టం చేయాలి



# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా

## ఎన్ని పర్యటనలైనా చేస్తాః సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా.. ఎన్ని పర్యటనలైనా చేస్తానంటున్న సీఎం రేవంత్.. ఇప్పుడు మరో టూర్ ఫిక్స్ చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన కోసం ఏప్రిల్ 15 రాత్రి బెంగుళూరు ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఆయనతో కలిసి వెళ్తున్నారు .

తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా.. 8 రోజుల పాటు జపాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటన ఏప్రిల్ 16 నుంచి 22 వరకు జరుగనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి బృందం టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హిరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. పారిశ్రామిక పెట్టుబడులు, సాంకేతిక సహకారం తదితర అంశాలపై చర్చలు జరగనున్నాయి.



## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి

# తీసుకెళ్లండి

-సీఎల్పీ భేటీలో రేవంత్ ఆదేశం
-భూ భారతి మహాద్భుతం
-వందేండ్ల సమస్యకు పరిష్కారం చూపాం
-ప్రజా ప్రభుత్వంలోని పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది
-బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు
-తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరి
-ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకం కావాలి
-రేపటి నుంచి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలి
-హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారం
-ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విషం చిమ్ముతున్నాయి
-సీఎల్పీ భేటీలో మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## సీఎం రేవంత్ రెడ్డి మిషన్ ఫ్యూచర్..

# జపాన్ పర్యటనకు బృందం సిద్ధం..

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రి కే.రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందం జపాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ పర్యటన 2025 ఏప్రిల్ 16 నుంచి 22 వరకు కొనసాగనుంది. జపాన్‌లో ముఖ్యంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హిరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటన తెలంగాణకు పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారాన్ని పెంచేందుకు ఎంతో కీలకమైనవని చెప్పవచ్చు.

**పర్యటన ప్రధాన లక్ష్యాలు**

పెట్టుబడులు ఆకర్షించడం: జపాన్ ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు నిర్వహించి, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడానికి చర్చలు జరపడం



## 2030 నాటికి 200 మిలియన్ ఎస్ఎఫ్‌టి కమర్షియల్ స్పేస్..

# 3లక్షల ఉద్యోగాలే లక్ష్యం!

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

2030 నాటికి రాష్ట్రంలో 200 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్- %ూ% కమర్షియల్ స్పేస్ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. మంగళవారం నానక్‌రాంగూడలో సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్



# హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ..



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ రానున్నారు. ఏప్రిల్ 25, 26వ తేదీల్లో హైదరాబాద్ వేదికగా జరగనున్న భారత్ సమ్మిట్‌లో ఆయన పాల్గొనున్నారు. ఆ క్రమంలో 25వ తేదీ రాహుల్ గాంధీ.. హైదరాబాద్ చేరుకొనున్నారు.హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ సదస్సుకు 100 దేశాల నుంచి దాదాపు 500 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. అందుకు సంబంధించిన లోగోతోపాటు థీమ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు.అలాగే ఈ సదస్సుకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైంకర్, కాంగ్రెస్ చీఫ్?

# తెలంగాణలో పొలిటికల్ వార్..

## ప్రకంపనలు సృష్టిస్తున్న కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు!

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

మీ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం..అనే మాట కొన్నాళ్లుగా తెలంగాణ రాజకీయాల్లో విపరీతంగా వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు పలు సందర్భాల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గట్టిగానే రియాక్ట్ అయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన పలు సభల్లో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మీరు ప్రభుత్వాన్ని కూలుస్తామంటే.. జనాలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకుంటారా?..చెట్టుకు కట్టేసి బట్టలూడదీసి కొడతారంటూ ప్రతిపక్షాలకు గట్టి వార్నింగే ఇచ్చారు.

ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్‌తో చల్లబడిన చర్చ..దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలతో మరోసారి వెలుగులోకి



# మా జోలికొస్తే తాట తీస్తాం..

## కొత్త ప్రభాకర్‌రెడ్డికి మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ వార్నింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**

దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మ అని ఆరోపణలు చేశారు. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో



# సిద్ధరామయ్యకు బిగిసిన ఉచ్చు

**ముడా కేసు దర్యాప్తును కొనసాగించండి**
**మే 7లోగా నివేదికివ్వండి లోకాయుక్తకు ప్రజా ప్రతినిధుల కోర్టు ఆదేశం**



బెంగళూరు, ఏప్రిల్ 15 : కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు ప్రజాప్రతినిధుల కేసులు విచారించే ప్రత్యేక కోర్టులో ఉచ్చు బిగిసింది. మైసూ రు నగరాభివృద్ధి ప్రాధికార(ముడా) ఇంటి స్థలాల కేటాయింపు కేసు దర్యాప్తును కొనసాగించాలని లోకాయుక్తను ప్రజాప్రతినిధుల కేసుల కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన కు టుంబసభ్యుల తప్పిదం లేదని లోకాయుక్త ప్రాథమిక చార్జ్‌షీట్(బి-రిపోర్ట్)లో పేర్కొంది. దీన్ని వ్యతిరేకించిన సామాజిక కార్యకర్త

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా..

జపాన్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. రాష్ట్ర అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని జపాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరనున్నారు.

ఏప్రిల్ 16న సీఎం బృందం నారిటా ఎయిర్‌పోర్ట్ ద్వారా జపాన్ చేరుకోనుంది. అదే రోజు జపాన్‌లోని భారత రాయబారి తో ఆతిథ్య భేటీ జరుగనుంది. ఏప్రిల్ 17న టోక్యోలోని సోనీ గ్రూప్, జైకా, %జీజు=రా%, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి ప్రముఖ సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీ సందర్శిస్తారు. ఏప్రిల్ 18న, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన అనంతరం టోక్యో గవర్నర్ తో ముఖ్యమంత్రి మర్యాదపూర్వక భేటీ అవుతారు. తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ ప్రతినిధుల సమావేశం, అలాగే టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ వంటి దిగ్గజ సంస్థల సీఈవోలతో భేటీలు జరగనున్నాయి. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.

ఏప్రిల్ 19న, టోక్యో నుంచి ఒసాకాకి వెళ్లే మార్గంలో మౌంట్ ఫుజి ప్రాంతాన్ని మరియు అరకురయామా పార్క్‌ను సీఎం బృందం సందర్శించనుంది. ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి బృందం కిటాక్యూషు సిటీకి వెళ్లి మేయర్ తో సమావేశమవుతుంది. ఎకో టౌన్ ప్రాజెక్ట్, మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్ సందర్శన కూడా షెడ్యూల్‌లో ఉన్నాయి. ఏప్రిల్ 21న ఓసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ ప్యావిలియన్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం, ఒసాకా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.
ఏప్రిల్ 22న, ముఖ్యమంత్రి బృందం హిరోషిమా వెళ్లి పీస్ మెమోరియల్ ను సందర్శించి, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పిస్తారు. తర్వాత హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్, అలాగే జపాన్%-%ఇండియా బిజినెస్ చాప్టర్ తో సమావేశాలు నిర్వహిస్తారు. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనున్నారు. ఈ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం అదే రాత్రి ఓసాకాలోని కాన్సాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి, ఏప్రిల్ 23న ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# సీఎం రేవంత్ రెడ్డి మిషన్ ఫ్యూచర్.. జపాన్ పర్యటనకు బృందం సిద్ధం..

సాంకేతిక సహకారం: జపాన్ ప్రఖ్యాత కంపెనీలతో, ముఖ్యంగా టయోటా, తోషిబా, ఐసిన్ వంటి సంస్థలతో సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించడం
ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025: తెలంగాణ పెవిలియన్ ప్రారంభం. తెలంగాణ ఈ ఎక్స్పోలో ముఖ్యమైన భాగంగా నిలబడనున్నారు
పరిశ్రమల అభివృద్ధి: తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి కోసం జపాన్‌లోని పరిశ్రమలకు మద్దతు అందించడం.
పర్యటన షెడ్యూల్
16 ఏప్రిల్ (బుధవారం) – టోక్యో
ప్రారంభం: ముఖ్యమంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల బృందం బెంగుళూరులోని ఎయిర్‌పోర్టు నుంచి జపాన్‌కు బయలుదేరతారు.
జపాన్ చేరుకోవడం: నారిటా ఎయిర్‌పోర్టు (టోక్యో)లో చేరుకున్న తర్వాత, భారత రాయబారితో సమావేశం జరుగుతుంది
17 ఏప్రిల్ (గురువారం) టోక్యో
పలువురు సంస్థలతో సమావేశాలు: ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (%జీ×జూా), జీజు=రా%, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి సంస్థలతో ముఖ్యమంత్రి బృందం సమావేశం ఉంటుంది.
తోషిబా ఫ్యాక్టరీ సందర్శన: సాయంత్రం, టోక్యోలోని తోషిబా ఫ్యాక్టరీని సందర్శించి, వాటి పరిశ్రమ విధానాలను తెలుసుకోనున్నారు.

18 ఏప్రిల్ (శుక్రవారం) %-% టోక్యో

గాంధీ విగ్రహానికి పుష్పాంజలి: టోక్యోలోని గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పణ

టోక్యో గవర్నర్‌తో సమావేశం: జపాన్ రాష్ట్ర ప్రభుత్వ పెద్దతో మర్యాదపూర్వక సమావేశం

ప్రముఖ కంపెనీల %జజూాం%తో సమావేశాలు: టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ కంపెనీల సీఈవోలతో వేర్వేరు సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఇన్నోవేటివ్ సాంకేతిక పరిజ్ఞానంపై చర్చలు జరుగుతాయి.

ఇండియన్ ఎంబసీ ఆర్గనైజ్డ్ ఇండస్ట్రీ సమావేశం: ఈ సమావేశంలో ఇండస్ట్రీ పట్ల జపాన్ నుంచి మద్దతు పొందేందుకు చర్చలు కొనసాగిస్తారు

సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన: టోక్యోలోని సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శించి, ప్రాజెక్టులు, వాటి శాస్త్రవేత్తలతో చర్చలు జరగతాయి.

19 ఏప్రిల్ (శనివారం) %-% ఒసాకా

మౌంట్ ఫుజి ప్రాంత సందర్శన: ఒసాకా నుంచి మౌంట్ ఫుజి సందర్శనకు వెళ్లి, దీంతో పాటు ఆ ప్రాంతం సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేస్తారు

అరకురయామా పార్క్ సందర్శన: ఈ పర్యటనలో భాగంగా, అరకురయామా పార్క్ సందర్శించి, పరిసరాలపై అవగాహన పెంచుకుంటారు

20 ఏప్రిల్ (ఆదివారం) %-% కిటాక్యూషు సిటీ ? ఒసాకా

మేయర్‌తో సమావేశం: ఈ రోజు కిటాక్యూషు సిటీలోని మేయర్‌తో సమావేశం నిర్వహించి, జపాన్ నగరాల నుంచి పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన చర్చలు కొనసాగిస్తారు

ఎకో టౌన్ ప్రాజెక్టు సందర్శన: ఎకో టౌన్ ప్రాజెక్ట్ పై చర్చలు జరుపుతూ, పరిసరాల్లో వాతావరణ పరిరక్షణకు సంబంధించిన వాటిపై అవగాహన పెంచుతారు

21 ఏప్రిల్ (సోమవారం) %-% ఒసాకా

టెక్స్‌కో వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం: ఈ రోజు ముఖ్యమైన సంఘటనగా, ఒసాకా లోని వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం

బిజినెస్ రౌండ్‌టేబుల్: ఈ సమావేశంలో జపాన్ లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ తో ఒక రౌండ్‌టేబుల్ సమావేశం జరిపి, తెలంగాణలో పెట్టుబడులపై చర్చలు జరుపుతారు.

ఒసాకా రివర్ ఫ్రంట్ సందర్శన: ఒసాకా నగరంలోని ప్రఖ్యాత రివర్ ఫ్రంట్ ను సందర్శించి, ఆ ప్రాంతం అభివృద్ధిపై చర్చలు జరుగుతాయి.

22 ఏప్రిల్ (మంగళవారం) %-% ఒసాకా ? హిరోషిమా

హిరోషిమా పీస్ మెమోరియల్ సందర్శన: ఈ రోజు హిరోషిమా పీస్ మెమోరియల్‌ను సందర్శించి, శాంతి, సమాజాన్ని ప్రోత్సహించడంపై చర్చలు జరిపే అవకాశం.

హిరోషిమా జపాన్–ఇండియా బిజినెస్ లంచ్: ఈ భేటీలో, జపాన్‌లోని భారతదేశంలోని వ్యాపార ప్రతినిధులతో కలిసి భవిష్యత్తులో బిజినెస్ ప్రాజెక్టులు గురించి చర్చ

మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీ సందర్శన: హిరోషిమాలోని మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీను సందర్శించి, ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధిపై చర్చలు

23 ఏప్రిల్ %-% హైదరాబాద్ తిరుగు

ఈ జపాన్ పర్యటన పూర్తి అయిన అనంతరం, 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బృందం ఒసాకా నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు

పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి

ఈ పర్యటన ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి జపాన్ నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని పెంచడం, సాంకేతిక సహకారం అందించడం లక్ష్యంగా సాగుతోంది. 2025లోని ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభించడం, రాష్ట్ర సంస్కృతి, సాంకేతికత, పరిశ్రమలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలకం కానుంది.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (అక్షరం న్యూస్)**
ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మనం తీసుకున్న గొప్ప నిర్ణయాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు హొటల్‌లో నేడు జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. భూ భారతి ఓ మహాద్భుతమని కొనియాడారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమైందన్నారు. ఆనాడు ?2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండిపోతుందన్నారు. మనం ఎంత మంచి చేసినా.. ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదని, మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
తెలంగాణ పథకాలతో ప్రధాని ఉక్కిరిబిక్కిరి
నిన్న మొన్నటి దాకా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని, ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారని విమర్శించారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారన్నారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. కులగణన మోదీకి మరణశాసనం రాయబోతోందని, దేశంలో తెలంగాణ మోడల్ పై చర్చ జరుగుతోందన్నారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్?ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయని చెప్పారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. సన్న బియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం స్పష్టం చేశారు.
భూ భారతిని రైతులకు చేరవేయాలి
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ని రైతులకు చేరువ అయ్యేలా చూడాలన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలన్నారు. దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు.
వందేళ్ల సమస్యను శాశ్వతంగా పరిష్కారం
సీఎం మాట్లాడుతూ కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని, ఇది మన పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని గుర్తు చేశారు.
వేటి నుంచి ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించేలా
ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ప్రతీ గ్రామం పర్యటించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. తాను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకం అవడానికే సమయం కేటాయిస్తానని చెప్పారు. హెచ్ సీ యూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందన్నారు. ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని, బీజేపీ, బీఆరెస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందన్నారు. మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోవాలని, ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

## హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ..

మల్లికార్జున ఖర్గేతోపాటు ఎంపీ రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా హాజరకానున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు శ్యామ్ పిట్రోడా, సల్మాన్ ఖుర్షీద్, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్ ఈ సదస్సులో పాల్గొనున్నారు. మరోవైపు రానున్ 25 ఏళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిచేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఇంకోవైపు దక్కన్ హెరాల్డ్ కేసులో ఈడీ.. తన ఛార్జ్ షీట్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతోపాటు శ్యామ్ పిట్రోడా పేర్లను చేర్చింది. అయితే ఇదే వ్యవహారంలో ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఈడీ సోమవారం ప్రశ్నించింది. ఈ ఘటన జరిగిన కొద్ది గంటలకే సోనియా, రాహుల్ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్‌లో చేర్చడం గమనార్హం.

## మా జోలికొస్తే తాట తీస్తాం..

అన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారని ఆరోపించారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని అన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదని చెప్పారు. ఎంతమంది ఎమ్మెల్యేలను కొంటారో కొనాలని సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో పొలిటికల్ వార్..

వచ్చింది. ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారంటూ ఆయన అన్న ఒకే ఒక్క మాట ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్ నేతలు కన్నెర్ర చేస్తున్నారు. కేసీఆర్ మాటలే కొత్త ప్రభాకర్ నోటి నుంచి వచ్చాయని%ౌ%ప్రభుత్వాన్ని పడగొడుతుంటే చూస్తూ కూర్చోవడానికి చేతగానివాళ్లెవరూ లేరంటూ కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.

ఇక కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు వరుసగా కౌంటర్స్ ఇస్తున్నారు. వ్యాపారవేత్తల దగ్గర డబ్బులు తెచ్చుకుని ప్రభుత్వాన్ని కూలుస్తామంటే చూస్తే ఊరుకునేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. కొత్త ప్రభాకర్‌రెడ్డికి జ్యోతిష్యం తెలుసేమో అంటూ విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మని.. కేసీఆర్ నోటి నుంచి వచ్చే మాటలే కొత్త ప్రభాకర్‌రెడ్డి నోట వచ్చాయని మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గజ్వేల్ నియోజకవర్గానికి కొత్త ప్రభాకర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా ఉన్నారని.. అక్రమంగా దోచుకున్న ఆస్తిని ప్రభుత్వం తీసుకుంటుందని భావించే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

మరోవైపు కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, గుజరాత్ వ్యాపారులతో కలిసి ప్రజా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. బీఆర్ఎస్ గత పాలనలో అవినీతిని దాచిపెట్టేందుకే ప్రభాకర్ రెడ్డి ఇలాంటి కుట్రపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగా ఉందని, బీఆర్ఎస్ ఇలాంటి వ్యాఖ్యలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచలేదని పేర్కొన్నారు.

## 2030 నాటికి 200 మిలియన్ ఎస్ఎఫ్‌టి కమర్షియల్ స్పేస్..

# 3లక్షల ఉద్యోగాలే లక్ష్యం!

హైదరాబాద్‌లో స్థాపించిన ఈ కేంద్రంలో ప్రస్తుతానికి 1,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయని%ౌ% వచ్చే 2%-%3 సంవత్సరాల్లో ఈ సంఖ్య రెట్టింపు కానుందని మంత్రి తెలిపారు.

గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్
%హైదరాబాద్ గ్లోబల్ బిజినెస్ హబ్‌గా ఎదుగుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ మార్పుతో కమర్షియల్ స్పేస్ డిమాండ్ భారీగా పెరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో డిమాండ్ తగ్గుతుంటే, హైదరాబాద్‌లో మాత్రం పెరుగుతోందని గుర్తు చేశారు. ఇతర నగరాలతో పోల్చుకుంటే హైదరాబాద్‌లో గత ఏడాది 56 శాతం వృద్ధిరేటు నమోదైందని చెప్పుకొచ్చారు. గత ఏడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌ను వివిధ కంపెనీలు లీజుకు తీసుకున్నాయని మంత్రి వివరించారు.

హైదరాబాద్‌లో జీసీసీల విస్తరణ..
ప్రస్తుతం నగరంలో 355 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (%+జజం%) ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇవి 3 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తున్నాయన ఆయన తెలిపారు. కేవలం గత ఏడాదిలోనే 70కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను కేవలం జీసీసీ హబ్‌గా మాత్రమే కాకుండా, ఇన్నోవేషన్, %=డణ%, ప్రొడక్ట్ డెవలప్మెంట్ సేవలు అందించే వేదికగా అభివృద్ధి చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్ర జీడీపీలో తెలంగాణ వాటా 2030 నాటికి ట్రిలియన్ డాలర్లకు చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

పెట్టుబడులపై దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి%ౌ
%తెలంగాణను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంటే.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని%ౌ% వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సిద్దరామయ్యకు బిగిసిన ఉచ్చు

బెంగళూరు, ఏప్రిల్ 15 : కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు ప్రజాప్రతినిధుల కేసులు విచారించే ప్రత్యేక కోర్టులో ఉచ్చు బిగిసింది. మైసూ రు నగరాభివృద్ధి ప్రాధికార(ముడా) ఇంటి స్థలాల కేటాయింపు కేసు దర్యాప్తును కొనసాగించాలని లోకాయుక్తను ప్రజాప్రతినిధుల కేసుల కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సిద్దరామయ్య, ఆయన కు టుంబసభ్యుల తప్పిదం లేదని లోకాయుక్త ప్రాథమిక చార్జ్‌షీట్(బి–రిపోర్ట్)లో పేర్కొంది. దీన్ని వ్యతిరేకించిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించారు. లోకాయు క్త దర్యాప్తు సరిగా లేదని అభ్యంతరం తెలిపారు. దర్యాప్తులో వదిలేసిన అంశాలను కోర్టు దృష్టికి తెచ్చారు. సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. లోకాయుక్త బి–రిపోర్టును అంగీకరించవద్దని విన్నవించారు. దీనిపై విచారణ జరిపిన ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయాధికారి సంతోష్ గజానన్ భట్ ముడా కేసులో విచారణ కొనసాగించాలని మంగళవారం లోకాయుక్తను ఆదేశించారు. ప్రాథమిక చార్జ్‌షీట్ ఆధారంగా నిర్ణయం తీసుకోలేమని, సమగ్ర నివేదికతో చార్జ్‌షీట్ దాఖలు చేసిన తర్వాతనే నిర్ణ యం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈడీ అభ్యంతరాల పిటిషన్ దాఖలు చేయవచ్చునని సూచించారు. మే 7లోగా సమగ్ర దర్యాప్తు నివేదికను సమర్పించాలని లోకాయుక్తకు సూచించారు. అప్పటివరకు ఈడీ తనిఖీలపై స్టే ఉంటుందని తెలిపారు. దీంతో బి–రిపోర్టు ఆధారంగా ప్రజాప్రతినిధుల కోర్టులో ఉపశమనం పొందవచ్చునని భావించిన సీఎం సిద్దరామయ్యకు షాక్ తగిలింది.

# కట్నం కేసులపై పార్లమెంటే చట్టం చేయాలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: వరకట్న వేధింపులు, మెయింటెనెన్స్ చెల్లింపునకు సంబంధించిన చట్టాలు దుర్వినియోగం కాకుండా.. మహిళలు, పురుషులకు సమానంగా వర్తించేలా మార్గదర్శకాలు ఇవ్వాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. కోర్టులు చట్టాలు చేయలేవని, ఇది పార్లమెంటు బాధ్యత అని పేర్కొంది. జనశ్రుతి అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిల్‌పై మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. చట్టంలో దుర్వినియోగం కాకుండా ఉన్న సెక్షన్లు ఏవో చెప్పండి అని స్వచ్ఛంద సంస్థ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. మహిళల సాధికారత కోసం ఐపీసీ 498ఏ (బీఎన్ఎస 84), సీఆర్‌పీసీ 125 సెక్షన్లను పొందుపర్చారని, కొన్ని ఘటనల్లో దుర్వినియోగం అయ్యాయన్న సాకుతో వాటి స్ఫూర్తిని దెబ్బతీయలేమని స్పష్టం చేసింది. ఈ సెక్షన్ల దుర్వినియోగంతో బాధితులుగా మారిన ఎవరైనా కోర్టులను ఆశ్రయించవచ్చుని, ఆయా కేసుల్లో మెరిట్‌ను బట్టి న్యాయస్థానాలు నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. అయితే పురుషులు కూడా భార్యలపై మెయింటెనెన్స్ కోసం కేసులు వేసే అవకాశం ఉండాలని స్వచ్ఛంద సంస్థ తరపు న్యాయవాది పేర్కొనగా.. కోర్టులు చట్టాలు చేయలేవని, పార్లమెంటు ఆ పని చేయాలని పేర్కొంది. ఈ మేరకు పిల్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

.... విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి
..... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొట్లాడి సాధించుకుందాం
.... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య
.... తపస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం







పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. ప్రస్తుత తరుణంలో విద్యా వ్యవస్థలు సమూల మార్పులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత సొంత జిల్లా అయిన పెద్దపల్లి కి తొలిసారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి బస్టాండ్ అయ్యప్ప టెంపుల్ కునారం రోడ్డు నుండి నందన గార్డెన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.
అనంతరం నందన గార్డెన్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మల్క కొమురయ్య కు శాలువా కప్పి పూలమలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా అడ్మినిస్ట్రేషన్ లోపం కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది అన్నారు. వీటిలో మార్పు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందించేందుకు కలిసికట్టుగా ప్రయత్నిద్దామని ఎందుకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు
ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనను గెలిపించిన తపస్ సంఘానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తన గెలుపు కృషి చేసిన ఉపాధ్యాయుల కోసం తన వంతు కృషి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించ్చాలి..



భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)
భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో జరిగిన 'థ్యాంక్స్ గివింగ్' %ఆ% ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా"ఎల్. భాస్కర్ మాట్లాడుతూ. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్లో 45 మంది విద్యార్థులు ఎంపికైనారు.

ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా"ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ బిఎస్సి(నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 45 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. మరియు భాస్కర మెడికల్ హాస్పిటల్ హైదరాబాద్లో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపినారు.

అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా"ఎస్.ఎల్.కాంతారావు గారికి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, భాస్కర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డ ఎస్. ఎల్. కాంతారావు, డా బి.సుబ్బారాజు, ఎస్ఎన్సి రామారావు, డా"యం.వి. కోటిరెడ్డి, డా ఎ"పుల్లయ్య, డా"చైతన్య డిప్యూటీ డిఎం %ఆ% హెచ్వో, డా"సంతోష్, డా పి. రాజశేఖర్, టి. సిద్దులు, సీతారామిరెడ్డి, గోళ్ళ భూపతిరావు, వావా లక్ష్మీనారాయణ, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, వి.కామేశ్వరరావు, రాజు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవానికి రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి తరలిరావాలి

### రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.కార్తిక్ రెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :

ఈ నెల 27 న వరంగల్లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి.కార్తిక్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పి కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అభిమానులకు, ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముఖ్య నాయకులకు సూచనలు, సలహాలతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. అనంతరం ముక్త కంఠంతో నాయకులందరూ ఎలక్షన్ ఎప్పుడు వచ్చినా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా కార్తిక్ రెడ్డిని గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, ఎస్ రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, లక్ష్మీరాజ్, అక్కల రఘు, బంద రాజేష్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, మైసిరెడ్డి, అరుణ్ ముదిరాజ్, శ్రీను అప్ప, రాజు, సురేష్, ఎల్ రాజు, సరిత, మహేష్, ఆర్ కుమార్, బాల్ రాజ్, బి వెంకటేష్, దుర్గాప్రసాద్, వెంకటరమణ, అశోక్ కుమార్, సోమ సందీప్, సునీల్, కిషోర్, భూదేవి, అరుణ రెడ్డి, పుష్పమ్మ, మమత, అనిల్, బొంబాయి రవి, సింహాద్రి, రిషి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రజతోత్సవ సంబరాలకు ఏర్పాట్లు

### సీతారాం ధూళిపాళ





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ మేరకు పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ సంబరాల దినోత్సవం జరుపుకునే విషయంపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి నిర్దేశం మేరకు మంగళవారం రోజున ఫలో వరంగల్లు పేరిట కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు కార్తీక్ రెడ్డి దశా దిశా నిర్దేశాల మేరకు పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు అందరూ కలసి ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఏప్రిల్ 27 న నెక్నాంపూర్ కూడలిలో అలాగే పుప్పాలగూడ ఎల్ ఐసి కూడలిలో, మణికొండ పరిధిలోని పాత ఆంధ్ర బ్యాంకు కూడలిలో, మర్రిచెట్టు కూడలిలో మొత్తంగా 4 చోట్ల పెద్ద ఎత్తున పార్టీ జెండా కార్యక్రమం జరుపుకొని అనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లుగడ్డకు వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుండి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్క గులాబీదళ సైనికుడు కలిసికట్టుగా పెద్ద సంఖ్యలో కదం కదం తొక్కుతూ తరలి వెళ్లడానికి కృత నిశ్చయంతో ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమం లో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే ధనరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, గుట్ట మీద నరేందర్, కీర్తి లతా గౌడ్, ధర్మపురి సుమ నళిని, శ్రీకాంత్, అందే లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, రేఖ, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## యుబిఐఎస్ఈ పై సర్వే

ఖమ్మం 0స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15( అక్షరంన్యూస్)

ఏన్కూర్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న భద్రతండ , గంగుల నాచారం, నాచారం,ఏన్కూర్ పి.ఎస్ ఏన్కూర్ హాజిలావాడ మండలం కేజీబీవీ ల యుడైస్ పై సర్వే నిర్వహించడం జరిగిందని ఏన్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు
కె సైదయ్య తెలిపారు. ఈ సర్వేలో పాఠశాల సౌకర్యాలు పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థుల వివరాలను సర్వే చేశారు. ఇంకా ఏమైనా పాఠశాలకు సౌకర్యాలు ఉన్న వాటిని కూడా
వీరు సర్వేలో పొందుపరిచారు . ఈ సర్వేను బద్రు తండా, నాచారంలలో సిఆర్పి కృష్ణ ప్రసాద్, గంగుల నాచారం, కేజీబీవీ లో డైట్ కాలేజ్ విద్యార్థిని అఖిల ,ఏన్కూర్%ఆ%, ఏన్కూరు హాజిలావాడలో డైట్ కాలేజీ విద్యార్థిని ఉష్మశ్రీ నిర్వహించారు. కేజీబీవీ లో నిర్వహించిన సర్వేలో జి సి డి ఓ తులసి గారు, పాఠశాల ఎస్ ఓ లావణ్య గారు, కేజీబీవీ ఉపాధ్యాయులు అపర్ణ శైలజ ప్రశాంతి ,జ్యోతి ,కవిత, సరూప సప్న తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాన్సీ నెంబర్లకు వినియోగదారుల ఆసక్తి

ఏకంగా రూ.12.49 లక్షలకు ఫ్యాన్సీ నెంబర్ దక్కించుకున్న కాంగురెంట్ డెవలెపర్స్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :
వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్ తీసుకోవడంలో వాహనదారులు పెద్ద ఎత్తున ఆసక్తిని కనబరిచినట్లు డిప్యూటీ రవాణా శాఖ అధికారి సదానందం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షల రూపాయలను వెచ్చించి పోటాపోటీగా నెంబర్లను పొందినట్లు వివరించారు. ఆర్టీఏ వాహనాల ఫ్యాన్సీ నెంబర్ తీసుకోవడంలోనూ పోటాపోటీగా రూ.12.49 లక్షలకు కాంగురెంట్ డెవలపర్స్ పొంది రికార్డు సృష్టించారు. రుద్రా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ రూ.8.50 లక్షలు, ఫియుజి సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1.77 లక్షలు, ముంగి జ్యోతి రూ.2.81 లక్షలు, మారబోయిన మహేష్ కుమార్ రూ.1.99 లక్షలు, గుర్రం మిథున్ రెడ్డి రూ.1.32 లక్షలకు దక్కించుకున్నారన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలకు తరలిరావాలి కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు మార్గదర్శకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27 న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్లాలని, కార్పొరేషన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడు యాదవ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ గంగని రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుధాకర్ గౌడ్, వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్, మహేందర్, గోవర్ధన్, పెంటయ్య, ఇంతియాజ్, సందీప్, యాదగిరి, ఉదయ్, హరి, మాధవి, మల్లేశ్వరి, జ్యోతి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని రోల్ మాడల్గ తీర్చిదిద్దుతా -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :
రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో రోల్ మాడల్గా తీర్చిదిద్దడం జరుగుతుందని, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన కొత్వాల్ గూడ వద్ద జలమండలి ఆధ్వర్యంలో రూ.82.16 కోట్లతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ వద్ద నిర్మించనున్న 20 ఎంఎల్డి సామర్థ్యం గల ఎస్టీపీ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు, రూ.21.86 కోట్లతో 6 ఎంఎల్డి సామర్థ్యం గల ఎస్టీపీ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగు నీటి వసతులు, వీధి లైట్లు ఏర్పాటులో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత తీసుకుంటున్నారు. కాంట్రాక్టర్లు ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆయన కోరారు.

## ఘనంగా రజతోత్సవ సంబరాలకు ఏర్పాట్లు

సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ మేరకు పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ సంబరాల దినోత్సవం జరుపుకునే విషయంపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి నిర్దేశం మేరకు మంగళవారం రోజున ఛలో వరంగల్లు పేరిట కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు కార్తీక్ రెడ్డి దశా దిశా నిర్దేశాల మేరకు పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు అందరూ కలసి ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఏప్రిల్ 27 న నెక్నాంపూర్ కూడలిలో అలాగే పుప్పాలగూడ ఎల్ ఐసి కూడలిలో, మణికొండ పరిధిలోని పాత ఆంధ్ర బ్యాంకు కూడలిలో, మర్రిచెట్టు కూడలిలో మొత్తంగా 4 చోట్ల పెద్ద ఎత్తున పార్టీ జెండా కార్యక్రమం జరుపుకొని అనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లుగడ్డకు వెళ్లనున్నట్లు తెలిపారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు మణికొండ నుండి ప్రైవేట్ బస్సులలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్క గులాబీదళ సైనికుడు కలిసికట్టుగా పెద్ద సంఖ్యలో కదం కదం తొక్కుతూ తరలి వెళ్లడానికి కృత నిశ్చయంతో ఉన్నామని వివరించారు.

## పేరిణి నాట్య ఉచిత శిక్షణ శిబిరం

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :
తెలంగాణ భాష, సంస్కృతిపై ఆసక్తి కలిగిన వారు పేరిణి నాట్య ఉచిత శిక్షణ శిబిరంను సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీ మణిదీప్తం ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పేరిణి నాట్యం 40 రోజుల నాట్య శిక్షణ శిబిరాల పోస్టర్ను ఎమ్మెల్యే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ మణిదీప్తం ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాష, సాంస్కృతికశాఖ పేరిణి నాట్యం 40 రోజుల నాట్యశిక్షణ శిబిరాలను హైదరాబాద్లోని జెడ్పీహెచ్ ఎస్, ఎస్ఎంఎస్ఎం జెడ్పీహెచ్ ఎస్, కాళీమందిర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సద్వినియోగించుకోవాలని తెలిపారు.



# ప్రకృతి వైపరీత్యాలు రీత్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి






## రాకాసి తండాను పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారిని
## వరద బాధిత ప్రాంతాన్ని పరిశీలించిన డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 ( అక్షరంన్యూస్ )

తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా వరద ముంపు ప్రాంతాన్ని మంగళవారం టీఎంహెచ్వో కళావతి భాయ్ సందర్శించారు.
గత సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తారీకు
వచ్చిన వరదలకు గ్రామం మొత్తం విచ్ఛిన్నమై అడివా అడవి బాట పట్టిన సంఘటన విధితమే దీనిలో భాగంగా నెల రోజులపాటు వరదబుంపునకు గురైన రాకాసి తండాలో
ఆరోగ్య శిబిరాలు పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినారు మరల అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు ఏ విధంగా తీసుకోవాలి ఆరోగ్య జాగ్రత్తలు ఏ విధంగా పాటించాలి విపత్తులు జరిగినప్పుడు వాటిని వైద్యరంగం పరంగా మనం ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాల పైన ఈరోజు రాకాసి తండాను సందర్శించడం జరిగిందని డిఎంహెచ్వో తెలియపరిచినారు ప్రతి ఒక్కరూ భద్రతాభావంతో ఉంటూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ జీవనశైలని మెరుగుపరచాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియపరిచినారు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా అన్ని రకాలుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపినారు కావున ప్రతి ఒక్కరూ ముందస్తు వచ్చే కాలానికి అనుగుణంగా వాతామరణ మార్పులు కావచ్చు ప్రకృతి విపత్తులు కావచ్చు వాటన్నిటి మనం సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని వేసవికాలంలో ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలకు ఎక్కువగా తిరుగుతుందని ఈ సందర్భంగా సూచించారు విపత్తులు వచ్చినప్పుడు ముందు ఈ ప్రాంతాలని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు ఈ సందర్భంగా తెలిపినారు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే మనందరం పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంటామని చెప్పినారు గత సంవత్సరం వచ్చిన వరదలకు పూర్తిగా నిరాశ్రయులైన మీకు ప్రభుత్వం తమ వంతు సహాయంగా మీకు నూతన గృహాలు మంజూరు చేస్తామని చెప్పిందని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో. డి ఎం డి హెచ్ ఓ కళావతి భాయ్, పి ఓ ఎన్ సి డి డాక్టర్ రామారావు'. ఏఎన్ హెచ్,%ు% డిపిఎం
దుర్గా, హెచ్ ఈవో రామయ్య , పి హెచ్ ఎన్ నిర్మల జ్యోతి, హెచ్ ఈ ఓ వినయ్ కుమారి ఏఎన్ఎం రచ్చ సీత ,అనిత, ల తో పాటు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు అనంతరం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి పలు రికార్డులను హాజరు పట్టికలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే పిల్లలకు బాసటగా భవిత కేంద్రాలు...

**ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
**భవిత కేంద్రాల ఆధునీకరణ చేపట్టాలి..**
**భవిత కేంద్రాల ఆధునీకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)



మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే బాలలకు భవిత కేంద్రాలు బాసటగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల ఆధునీకరణ పై ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు ఉన్నట్లు, ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు విద్యతో పాటు, వారిని సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలను, మోడల్ అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దినట్లుగా, మోడల్ భవిత కేంద్రాలుగా చేయాలన్నారు. మోడల్ భవిత కేంద్రాల్లో ఏమేం అవసరాలు ఉన్నాయో, నిష్ణాతులైన బృందం, కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, బెంచీలు, ఉపకరణాలు, వీల్ చైర్ లు తదితర అన్ని రకాలుగా సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. భవిత కేంద్రాల్లో పిల్లలు ఎక్కువగా నమోదై, అవసరాలు ఉన్న దానిని పూర్తిస్థాయిలో ఆధునీకరణ కు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒకవేళ భవనం శిథిలావస్థలో ఉంటే, క్రొత్త భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేసి శనివారం లోగా సమర్పించాలన్నారు. అవసరమున్న చోట రవాణాకు బస్ సౌకర్యం గురించి ప్రణాళిక చేయాలన్నారు.

భవిత కేంద్రాల్లో ఉపకరణాలు, వసతుల కల్పనకు ఏర్పాటుచేసిన 3 మెన్ కమిటీ భవిత కేంద్రాల క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి, కేంద్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి, ఎలాంటి డిజైన్, కావాల్సిన వసతులు, ఉపకరణాల గురించి కార్యాచరణ చేయాలన్నారు.

మే నెలలో చేపట్టే బడి బాట కార్యక్రమంలో ఐఈఆర్పీ లు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే చేపట్టి, వారు ఏ పాఠశాల ఎక్కడ విద్య నభ్యసించుచున్నది, ఒకవేళ ఇంట్లోనే ఉంటే దగ్గర్లోని భవిత కేంద్రానికి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ సర్వే చేపట్టి, ఈ ప్రక్రియ ఖచ్చితత్వం తో చేయాలన్నారు. సర్వేలో వైకల్యంతో బాధపడే వారిని గుర్తించి, వారిని భవిత కేంద్రాలకు రప్పిస్తూ, వైద్య సేవలతో మెరుగయ్యేలా తీర్చిదిద్ది, సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్య అందించాలన్నారు. ఫిజియోథెరపి, యోగా, వ్యాయామాలు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అభ్యాసనా సామర్థ్యం పెంపొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జనాభాలో 1.4 శాతం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటారని, ఈ దిశగా సర్వే ప్రాపర్ గా చేపట్టాలన్నారు.

మండలాల వారిగా పదో తరగతి పూర్తయినవారి జాబితా తీసుకొని, వారు ప్రభుత్వ కళాశాలల్లో నమోదు అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వీటితోపాటు ప్రభుత్వ కెజిబివి, రెసిడెన్షియల్ కళాశాలలు ఉన్నట్లు, వీటిలో 100 శాతం నమోదులు జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, విద్యాశాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, 3 మెన్ కమిటీ సభ్యులైన మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..

## మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మధిర /ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇల్లు, ఇళ్లస్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు
పాగి బాలస్వామి, శ్రీ రామోజీ యోగేష్ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. తొలి సభ్యత్వాన్ని సీనియర్ జర్నలిస్టులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురలి చేతుల మీదగా సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామికి అందించారు. ఈ సందర్భంగా
వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మధిర ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి సారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో, రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.
ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశి కుమార్, ముప్పా మురళి, మక్కెన నాగేశ్వరరావు, కిలారి కిషోర్, నాళ్ల శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావు, పసుపులేటి వాగేంద్ర శ్రీనివాసరావు, సుంకర సీతారాములు, చల్లా శ్రీనివాసరెడ్డి, ముప్పా రామకృష్ణ, రావూరి కృష్ణ ప్రసాద్, దుబాసి రాజేష్, రాము, మధు, పల్లబోతు ప్రసాదరావు, వేముల నవీన్, కొంగల విజయ్, పసుపులేటి ఈశ్వర్ రవితేజ, ఆదూరి విజయ్ రాజు, లిక్కి రవీంద్ర, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి, తలారి రమేష్, పగిడిపల్లి ప్రభాకర్, కంచ పోగు కోటేశ్వరావు, వేల్పుల పవన్, దోర్నాల కృష్ణ, సంతోష్ వివిధ పత్రికలు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఘనంగా పల్లా కిరణ్ జన్మదిన వేడుకలు.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)


భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున జన్మించిన ప్రముఖ సమాజ సేవకుడు





పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఖమ్మం :ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని వర్గాలలో ఉన్న ఆయన అభిమానులు మరీ ముఖ్యంగా యువత, మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పల్లా కిరణ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు, జన్మదినం ఘనంగా నిర్వహించిన తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య , కందుల ఉపేందర్, పెద్ద ఎత్తున పల్లా కిరణ్ అభిమానులు పాల్గొన్నారు

## కాల్వ రమేష్ కు దళిత రత్న అవార్డు




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 15/అక్షరం న్యూస్ :
తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, దళిత రత్న అవార్డు గ్రహీత కాల్వ రమేష్ అన్నారు. కాల్వ రమేష్‌కు దళిత రత్న అవార్డును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అందజేశారు. ఈ మేరకు రవీంద్ర భారతిలో కాల్వ రమేష్ కు దళిత రత్న అవార్డును ప్రదానం చేశారు. ఈ మేరకు కాల్వ రమేష్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ.20.19 కోట్లు విడుదల.

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)



హైదరాబాద్– బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు.
ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు.
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు 12 మంది లబ్దిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే
బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు.
బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు.
కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు.
అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

## విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు రూపొందించుకోవాలి...

### ఇప్పటి నుండే మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకోవాలి... ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

గిరిజన బాలబాలికలు జీవితంలో అత్యున్నత స్థానంలో నిలవడానికి మనసులో అనుకున్న గోల్ సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకొని తాను సాధించి జీవితంలో స్థిరపడ దానికే ప్రేరణ కెరీర్ గైడెన్స్ ద్వారా అవగాహన పెంపొందించుకోవడానికి ప్రతి పాఠశాలలో నిర్వహించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకొని జీవితంలో స్థిరపడే దిశగా ఇప్పటి నుండే మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.
మంగళవారం నాడు ఖమ్మంలోని ఏహెచ్ఎస్ బాలికలు, మధిర లోని ఎస్ టి జి హెచ్ బాలికలు, పి ఎం హెచ్ అర్బన్, రూరల్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలతో కాక 8వ,9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటి నుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం పిల్లలందరూ తెలుసుకునే విధంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, చాలా వరకు పిల్లలు అర్ధం చేసుకొని ఉంటారని ఇప్పటినుండే తప్పనిసరిగా విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలు విద్యార్థిని విద్యార్థులు అవగాహన చేసుకుని భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారో విద్యార్థినీ విద్యార్థుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ప్రతిరోజు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నది లేనిది తెలుసుకొని మధిర ఎస్టీజీహెచ్ బాలికల పాఠశాలలో భోజనం చవిచూశారు. వేసవి సెలవులు ఇవ్వగానే విద్యార్థిని విద్యార్థులు వారి ఇండ్లకు వెళ్లిపోతారని, సంబంధిత హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ఈ వేసవి సెలవుల్లో చేయించుకోవాలని, పిల్లలు వేసవి సెలవులు కాగానే వారి పాఠశాలలకు చేరుకునే సమయంలో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తప్పనిసరిగా వారి పాఠశాలల్లో మైనర్ రిపేర్లు చేయించుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి, ఏ టి డి ఓ సత్యవతి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వక్షోత్సవాల సంబురాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 15:**
మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం-2025-పోషణ్ అభియాన్ పేరిట చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా చేపట్టిన పోషణ వక్షోత్సవాల సంబరాలను మండలంలోని కంచనపల్లి, కోమల్ల గ్రామాలతో పాటు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నసీమున్నీసా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషకాహారం,ఆరోగ్య రక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై మరింత అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే పోషణ వక్షోత్సవాల కార్యక్రమంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.సుజాత, ఎం.విమల, కోమలత, సౌందర్య, సరోజ, రాజేశ్వరి.మమత, వాణి, లావణ్య, కళ్యాణి, అనూష. జె. అరుణ తదితరులు పాల్గొన్నారు

# సన్నాహాక సమావేశం విజయవంతం చేయాలి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్)**
తెరాస సన్నాహాక సమావేశం విజయవంతం చేయాలని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారుబీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ కు జన సమీకరణ కోసం ముస్తాబాద్ మండల కేంద్రం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పటు చేశారుతేదీ 17-4-2025 గురువారం రోజున ఉదయం 10 గంటలకు మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు గారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్ళడానికి, సన్నాహక సమావేశం కలదని. అన్ని గ్రామల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరు పాల్గొవాలని కోరారు పార్టీ యువజన, విద్యార్థి విభాగం, మహిళా విభాగం అందరూ పాల్గొవాలని కోరారుఈ సమావేశం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు , మాజీ జిల్లా కో-అప్షన్ మెంబర్ సర్వర్ పాషా , ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి , పార్టీ నాయకులు చెవుల మల్లేశం , ముస్తాబాద్ మండల యుత్ అధ్యక్షులు శీలం స్వామి, మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్, ముస్తాబాద్ పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు మెంగని బాల్ లక్ష్మి, పార్టీ నాయకురాలు, మెంగని స్వర్ణలత , నాయకులు గుండెల్లి రాములు , తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో జరిగే 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి

**రామగుండం మాజీ శాసనసభ్యులు**
**పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా మంగళవారం 5 ఇంక్లయిన్ పట్టణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి.సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి
రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు.
5 ఇంక్లైన్ పట్టణ అధ్యక్షులు 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాకం లతా దామోదర్ 34 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంజర్ల మౌనిక రాజు 33 డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ కుమార్ మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి ,మాజీ కౌన్సిలర్ కుడుదుల శ్రీనివాస్ , నాయకులు చీకట్ల లక్ష్మయ్య, లక్ష్మీరాజం, మేకల నవీన్, రాస మల్ల విజేందర్, బుర్రి వెంకటి , బొడ్డు రాజేశం, గాండ్ల సునీల్ ధరణి రాములు పోరండ్ల నారాయణ , దుస్స వెంకటేష్ , ఎర్రోళ్ల రాజు , లంక దాసరి హరికృష్ణ, రామరాజు అనుమల శంకర్ ,గుంషావలి , శ్రీహరి, శ్రీనివాస్ , డిష్ రవి తదితరులు పాల్గొన్నారు

# కల్లాల వద్దే కాంటాలు.. ముస్తాబాద్‌లో ధాన్యం దళారుల పాలు..!





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -15(అక్షరం న్యూస్ )**
ఆరుగాలం శ్రమించి దుక్కి దున్ని నారు పోసి నీరు పెట్టి కోత కోసి కుప్పలూడ్చి వరి ధాన్యం అమ్మకానికి ఎదురుచూసే రైతన్నకు ఎప్పటిలాగే ప్రభుత్వం ధాన్యం కోనుగోళ్లకు పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు ఇప్పటికే పౌరసరఫరాల శాఖ జిల్లా లో కొనుగోలు లక్ష్యాలు నిర్దేశించింది. యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఇప్పటికే రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయినా. ధాన్యం కొనుగోళ్లు మొదలు కాలేదు .అయితే తేమ ఆధారంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఇబ్బంది పెట్టిన సంధర్భాలు అనేకం. మద్ధతు ధర లభిస్తుందా అనేది మరో ప్రశ్న. ఈ నేపథ్యంలో.ధాన్యం దళారుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. రైతు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొందరు దళారులు గద్దల్లా తన్నుకుపోతున్నారు.మండలాల్లోని కొందరు దళారులు ఒక్కొక్కరు.. ఒక్కో సీజన్లో రూ.50 లక్షల నుంచి రూ.కోటి సంపాదిస్తున్నారంటే వారి మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్ధమవుతోంది. ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన రైతుల పంట దళారులు కొంత, తూకాల్లో తేడాల్లో కొంత, పురుగు మందుల వడ్డీల పేర కొంత.. ఇలా దోచుకుంటుంటే సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దళారుల మోసాలపై సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశాలు లేకపోలేదు
సీజన్ కు 50లక్షల నుండి కోటి..మండలాల్లోని కొందరు దళారులు ఒక్కొక్కరు.. ఒక్కో సీజన్లో రూ.50 లక్షల నుంచి రూ.కోటి సంపాదిస్తున్నారంటే వారి మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్ధమవుతోంది. ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన రైతుల పంట దళారులు కొంత, తూకాల్లో తేడాల్లో కొంత, పురుగు మందుల వడ్డీల పేర కొంత.. ఇలా దోచుకుంటుంటే సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దళారుల మోసాలపై సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశాలు లేకపోలేదు
తక్కోవా ధర .. మరోవైపు అకాల వర్షాల భయానికి పచ్చి వడ్లనే అమ్ముతున్నారు. కొందరు నేరుగా మిల్లర్లకు తరలించి అరకొర ధరకు విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు మిల్లర్లు, దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. తాలు, తేమ శాతం అంటూ మోసాలకు పాల్పడుతున్నారు
ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,330 ఉండగా, దళారులు రూ.1890కే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు క్వింటాకు దాదాపు రూ.400 నష్టపోతున్నారు. దీంతో పాటుగా అదనంగా సంచికి కిలో, తాలు, తేమ పేరిట మరో కిలో కోత విధిస్తున్నారు.
మద్దతు ధర అందేలా చూడాలి ..ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఉదయాన్నే కల్లాల వద్ద కాంటాలు పెట్టి ధాన్యాన్ని దళారులు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన వాటి ద్వారా కొనుగోలు చేయాలని, ప్రభుత్వ మద్దతు ధర రైతులకు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**అదనపు కలెక్టర్ డి.వేణు -డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**
**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -15 అక్షరం న్యూస్**
జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాల అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# యువత దేశంలో అన్ని రంగాల్లో ముందుండాలి

**కమాండింగ్ అధికారి జయంత్**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
యువత దేశ సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అని3వ బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధరాలి జయంత్ అన్నారు. మంగళవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని కేంద్రీయ విద్యాలయం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు భద్రత బలగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, సాహసం, ధైర్యం గల యువతకు త్రివిధ దళాలలో పారామిలిటరీ విభాగాలలో ఉపాది అవకాశాలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని రకాల సామర్ధ్ పెంచుకొని అవకాశాలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభన్ బాబు ఇంచార్జ వకీల్ సింగ్ సీనియర్ అధ్యాపకులు బ్రహ్మయ్య , ఎన్సిసి విద్యార్థులు, విద్యార్థినులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయంత్ కు విద్యార్థుల నుంచి ఘన స్వాగతం లభించింది.

# అమ్మ కళ్ళు.. ఇద్దరు అందులకు వెలుగులు..!

**- దుఃఖంలో కూడా కొడుకులు, కూతురు తల్లి నేత్రాలు దానం**
**- ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు నేత్రాలు తరలింపు**
**- కుటుంబాన్ని అభినందించిన సదాశయ ప్రతినిధులు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అమ్మ మరణించినా... ఆమె కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. అమ్మ కళ్ళను మట్టికో నిప్పుకో అర్పించకుండా... దుఃఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతురాలి భర్త, కొడుకులు, కూతురు నేత్రదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు.గోదావరిఖనికి చెందిన సంద చంద్రకళ(60) అనే గృహిణి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా, ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన సంద గోపతి అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి భార్య చంద్రకళ, సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేస్తే, ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియషన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దీంతో మృతురాలి భర్త గోపతి. కొడుకులు, కోడళ్లు సాగర్-జ్యోతి, కుమార్-సౌజన్య, కూతురు, అల్లుడు స్వప్న-మధు స్పందించి ముందుకు వచ్చారు. మృతురాలి నేత్రాలను టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి, హైదరాబాద్లోని ఎల్వీప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు. తల్లిని కోల్పోయిన విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకులు, కూతురును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తో సుధీర్ గౌడ్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఐకెపి కేంద్రాలను పరిశీలించిన.. తాసిల్దార్ సురేష్ కుమార్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడి మండల పరిధిలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్ పరిశీలించారు, ఐకెపి తల్లాడ, గొల్లగూడెం, కలకోడిమా, కుర్నవల్లి, ఐకిపీ సెంటర్లను పరిశీలించామని గన్నిసంచుల, కొరత ఉందని, ఇండెంట్ పెట్టామన్నారు త్వరలోనే ఎన్ని సంచులు సెంటర్లకు చేరుతాయన్నారు,



# భూ భారతి చట్టంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**భూ భారతి అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి**

**భూ భారతి చట్టం అమలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 15 : అక్షరం న్యూస్**




తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మన పెద్దపల్లి జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయం చేయడమే నిజమైన సంతోషం

**-ఐన్టియుసి అర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి - పుట్టినరోజు సందర్భంగా పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:**

నిరుపేదలకు సహాయం చేయడమే నిజమైన సంతోషకరమైన రోజు అని ఐన్టియుసి అర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు.. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని మూడు నిరుపేద కుటుంబాలకు ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న కార్యక్రమాలు పత్రికల, సామాజిక మాధ్యమాల చూసి పేదవారి సహాయం చేయాలనే సంకల్పంతో కోట రవీందర్ రెడ్డి స్పందించడం అభినందనీయమని తెలిపారు.అంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,సింగరేణి యువబలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో నిజమైన పేదలను గురించి సహాయం చేయడం మమ్మలను చలిచివేసింది అందులో భాగంగా ఈరోజు నేను నా పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా సహాయం చేస్తానని గంట వెంకటరమణ రెడ్డి కి తెలపడం జరిగింది.ఇతరులు కూడా మీ శుభకార్యాలలో పెద వారికి సహాయం చేసే విధంగా ఆలోచించాలి అని తెలిపారు. కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు బెల్లం శ్రీనివాస్,బత్తుల రమేష్, పన్నూరు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, వేముల తిరుపతి,అనవేన శ్రీనివాస్, శంకర్ ముదిరాజ్ ,కోట నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మూడు చక్రాల బండికి తగ్గిన ఆదాయం

**ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు -ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం**

**అటకెక్కిన ఏడాదికి రూ.12వేల ఎన్నికల హామీ**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -15 (అక్షరం న్యూస్ )**

మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రస్తుతం ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఆ పథకం అమలు కావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక ఇబ్బంది పరిస్థితులు ఎదుర్కొంటున్నారు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది.. కొంత దూరం ప్రయాణాన్ని ఆటోల్లో మాత్రమే కొనసాగిస్తున్నారు.. ఆటో జీవనమే ప్రధాన ఆధారం ...ముస్తాబాద్ మండల కేంద్రానికి వంద ల సంఖ్యలో నడుస్తాయి. ఆటో జీవనమే ప్రధానాధారంగా కుటుంబాలు పోషించుకుంటున్నారు. వచ్చే ఆదాయంతో ఆటో ఫైనాన్స్ చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఆటో ట్రిప్పులు తగ్గిపోవడంతో ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు

నాడు కిటకిట.. నేడు కటకట..సరిగ్గా పదిహేడు నెలలకు ముందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు, విద్యార్థిను లు, ఉద్యోగినులతో కిటకిటలాడిన ఆటోలు.. నేడు అవే వేళలో ఎవరూ ఎక్కక వెలవెలబోతున్నాయి. ఫలితంగా ఆటో కార్మికుల బతుకులు కటకటలాడుతున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న ఏకైక దుర్బుద్ధితో ఎడాపెడా ఇచ్చిన హామీల్లో భాగంగా ఆలోచన ఫలితంగా తెచ్చిన 'మహాలక్ష్మి' పథకం మహిళలను సంతృప్తి పరిచిందోలేదోగానీ ఆటోరిక్షా తోలకాన్నే వృత్తిగా ఎంచుకొని కుటుంబాలను పోషించుకుంటున్న వేలాది ఆటో కార్మికుల జీవితాలను ఒక్కదెబ్బకే ఛిద్రం చేసింది. ఫలితంగా వారి జీవితం.. సగటు రైతు కూలీకంటే దయనీయమైంది. 'పిలిస్తే పలికే నేస్తాన్ని.. మీ చెంతనే ఉండే ఆటో డ్రైవర్‌ని' గర్వంగా చెప్పుకునే ఆటోవాలాల గౌరవం గంగపాలైంది

ప్రభుత్వం డిమాండ్లను నెరవేర్చాలి.. ఆటోవాలాల సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

సద్ది నరేష్ ఆటో డ్రైవర్.. ప్రతి ఆటో డ్రైవర్ కు రాజీవ్ యువశక్తి





వికాసం పథకం అందించాలి

..ప్రభుత్వం ఆటోవాలాలను ఆదుకొని సమస్యలు పరిష్కరించాలి. ఏళ్ల తరబడి ఆటో నడపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పొద్దంతా ఉన్నా ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. ..పడిగే నర్సింలు ఆటో డ్రైవర్.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం.. మాజీ జడ్పీటీసీ నాగం కుమార్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -15(అక్షరం న్యూస్ )**

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు ముస్తాబాద్ మండల ఇంచార్జి మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు మంగళవారం ముస్తాబాద్ మండలం బంధనకల్ వెంకట్రావుపల్లి మొరాపూర్ లో మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు రంజిత్, తుపాకుల శీను, రాజిరెడ్డి, గోవర్ధన్ నాయక్, సారధ్యంలో జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్నరు గ్రామల లో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ ను ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి చేయించారు. ఈ సందర్బంగా ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారురాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జల రాజు జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి, మండల, గ్రామ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు గోదావరిఖని ఆర్యవైశ్య భవన్‌లో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన గోదావరిఖని ఆర్యవైశ్య భవన్ లో ఉచితంగా నేత్ర వైద్య శిబిరం అవసరమైన వారికి ఆపరేషన్ల శిబిరం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి జిల్లా కంటి వైద్య ఆపరేషన్ల శిబిర చైర్మన్ లయన్ సంధినేని గోపాలరావు, స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు నార్ల ప్రసాద్ కార్యదర్శి మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారి కోదాటి ప్రవీణ్ తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులు కలిగిన వారికి ప్రయాణ ఖర్చులతో పాటు భోజనం ఖర్చులు, ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇస్తామని వారు తెలిపారు. అవసరమైన వారు ఇతరులకు కూడా సంబంధిత సమాచారం చేరవేసి కంటి పరీక్షలకు తీసుకురావాలని కోరారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందని వారు తెలిపారు. ఇంకా వివరాలు కావాలి అనుకుంటే 905229099 ఫోన్ చేయాలని సూచించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రమేష్



**నల్గొండ /అడవిదేవులపల్లి /ఏప్రిల్ 15/ అక్షరం టౌన్ న్యూస్**

అడవిదేవులపల్లి : ఉపాధి హామీ పనులను ఎంపీడీవో మాతంగి రమేష్ పరిశీలించారు. మంగళవారం నాడు మండలంలోని గోనియా తండా,చాంప్ల తండా గ్రామ పంచాయతీలలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఉపాది హామి పనులను ఎంపీడీవో మాతంగి రమేష్, ఏపీవో సూరా నాయక్ తో కలిసి పరిశీలించి,కూలీలకు రోజువారి పనికి వేతనం 307/- లకు ఇంప్రూవ్ చేయుటకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ మొత్తం ఉపాధి హామీ కూలీలు ఈ రోజు 12 వందల మంది వస్తున్నారు, 3000 మందికి పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలను, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాతంగి రమేష్,ఏపీవో సూర నాయక్,పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ మంగతా నాయక్ పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల కలసేవకులకు బిజెపి ఘనంగా సత్కారం



**జ్యోతి నగర్ ఎన్టిపిస ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ లక్ష్మి నగర్ మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా అయోధ్యలో రామమందిరం నిర్మాణం చేయాలనీ సంకల్పం తో సుమారు 35సంవత్సరాల క్రితం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి ప్రాణాలు సైతం లెక్కచెయక ఎన్నో కష్టాలకు ఓర్చి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య కు బయలుదేరి కరసేవాలో పాల్గొన్న సంఘ్ పరివార్ క్షేత్ర కార్యకర్తలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లక్ష్మి నగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా పలువురు కరసేవకులు వారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ 3దశబ్దాలక్రితం జరిగిన ఈ కరసేవ ఇక్కడి ఎందరో జాతీయవాదులకు స్ఫూర్తినిచ్చిందని నేడు బీజేపీ అధికారం లో వుంది అంటే ఎంతోమంది కరసేవకులు ప్రాణత్యాగ%శీ% చేసిన ఫలితమే అని అన్నారు.వారి స్ఫూర్తి తో కార్యకర్తలు నిభద్దత తో పార్టీ కోసం పని చేయాలనీ అన్నారు. ఈ సందర్బంగా మేరుగు హన్మంత్ గౌడ్ మాట్లాడుతూ ఆ నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వెళ్లిన 3బృందాలలో ఒక బృందానికి నాయకత్వం వహించే అవకాశం రావడం ఎంతో సంతృప్తి నిచ్చిందని నెల రోజుల పాటు 800 కిలోమీటర్లు నడిచి అయోధ్య దగ్గర్లోని ప్రతాపఘాడ్ ప్రాంతానికి చేరుకొని అరెస్ట్ అయ్యి తరువాత అక్కడి పోలీసుల కళ్ళు గప్పి అయోధ్య కు చెరుకున్నామాన్నారు. దేశం మొత్తం నుండి కరసేవకు కార్యకర్తలు రావడంతో ఉత్తరప్రదేశ్ లో మైదానాలు జైళ్లు గా మారాయని ఐనా అక్కడి ప్రభుత్వం కరసేవకులను ఎంతో ఇబ్బంది పెట్టిన మూలయం సింగ్ కాల్పులకు తెగబడిన రామ మందిర నిర్మాణమనే సంకల్పం తో కార్యకర్తలు ముందుకు కదం తొక్కరాని ఆ కరసేవాలో మన ప్రాంతం నుండి 600మంది కార్యకర్తలు పాల్గొనడం సంతృప్తి నిచ్చిందని అన్నారు.. ఆనాడు కార్యకర్తల యోగదానమే నేటి ఈ ఫలితాలని వారి ఇచ్చిన వారసత్వం తో నేటి కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో కరసేవకులు ఇస్సాంపల్లి వెంకన్న, గిరిధర్ లాల్ రాటి, విజయగిరి వెంకటేశ్వర్లు, నీలం తిరుపతి, వేముల చంద్రమౌళి , గోగుల రవీందర్ రెడ్డి, మడికొండ శ్రీనివాసు, కుంభాల రాజు,నీలం శ్రీనివాస్, నీలం రవి,చెల్పూరి సత్యనారాయణ,నీలం రాధక్క,కుక్కాడపు మురళి, అనవేన సత్యనారాయణ, వెలగం లక్ష్మీనారాయణ, నరసింహస్వామి, తదితరులతో పాటు బీజేపీ జిల్లా నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, కోమల మహేష్,అపర్ణ, రాకేష్, అందె రాజకుమార్, మేరుగు శ్రీనివాస్, ఉషాలు, గంధం అజయ్, పెండ్యాల రఘు, జక్కన్న బాలకృష్ణ మ్యాధరవేన రాకేష్,మేకల ఆమని, ఆకాష్ సునానీ, బుంగ మహేష్ , కుర్మా అరుంధతి, గుంపుల వంశీ,తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కార్యాచరణ

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి లబ్ధిదారుల జాబితా సేకరించాలి**

**ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల తుది పరిశీలన**

**ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, మనకు వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పై ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హత ఉండి ఇంటి స్థలం ఉన్న దరఖాస్తుల సంఖ్య ప్రాతిపదికగా సదరు గ్రామాలకు, వార్డులకు ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామాలు, వార్డులలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి, అర్హుల జాబితాలో నుంచి మొదటి విడత మంజూరు చేసేందుకు గ్రామానికి అలాట్మెంట్ చేసిన ఇండ్ల సంఖ్యకు 25 శాతం బఫర్ తో లబ్ధిదారుల ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి/ వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యుల తుది ఆమోదంతో మే ఐదు లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసు కుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంది రమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధి కారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో మౌలిక వసతులు కల్పిస్తా

**- మల్క కొమురయ్య టీచర్స్ ఎమ్మెల్సీ**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ జల్ద అరుణ శ్రీ ఐఏఎస్ ల తో టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య భేటి అయ్యారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు ఇతర సౌకర్యాలపై కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తాను కూడా పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు తెలుసునని వాటిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందని మల్కా కొమురయ్య అన్నారు. అనంతరం పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ పీ కరుణాకర్ ఐపీఎస్ ను కలిశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై బ్లాక్ స్పాట్‌ల పరిశీలన



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:**

రామగిరి మండల పరిధిలో గల కల్వచర్ల శివారు నుండి రామయ్య పల్లి వరకు గల మెయిన్ రోడ్డు పై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను మంగళవారం ఎస్సై చంద్రకుమార్, ఆర్ అండ్ బి ఏ ఈ ఈ సాయి తేజ తో యుక్తంగా పరిశీలించడం జరిగింది. ప్రమాదాలు జరగడానికి రోడ్లపై గల ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి ఏ విధమైన భద్రత చర్యలు చేపట్టాలో సూచించడం జరిగింది. అదేవిధంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని సూచించడం జరిగింది.

## వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 15 అక్షరం న్యూస్**




వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రీడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట్, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లను, సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-15(అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ నూతన పధవి బాధ్యత లు చేపట్టిన తరువాత వారి పరిధిలోని గంభీ రావు పేట్, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ల ను మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ల ఆవరణలో 5స్ అమలు తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకుని,రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.,పెండింగ్ లో ఉన్న కేసులపై అరా తీశారుఅనంతరం ఎస్పి మాట్లాడుతూ... ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ సమాచార వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు,గంజాయి వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు శ్రీనివాస్,మొగిలి, ఎస్.ఐ ప్రేమనందం,సిబ్బంది ఉన్నారు.

## 16 నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పనులు పూర్తి చేసి నిజాయితీ నిలుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు శంకేసి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోదరి సత్యనారాయణ గౌడ్, సెంటినరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాపురబోయిన భాస్కర్, మేదర బోయిన కుమార్ యాదవ్, అల్లం తిరుపతి, దామెర శ్రీనివాస్, బుర్ర శంకర్, వేగోళపు మల్లయ్య గౌడ్, గొడుగు రమేష్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కొండంత భరోసా

**- కూరగాయల అమ్మ నీడకు గొడుగు అందజేసిన భరోసా నసీమ**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా ఎన్.టి.పి.సి మేడిపల్లి సెంటర్ లో మంగళవారం భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమా ఆధ్వర్యంలో నిరుపేద మహిళ చంద్రకళకు గొడుగు అందజేశారు. చంద్రకళ కుటుంబ సభ్యులు అనారోగ్య కారణాలతో కొడుకు కోడలును పోగొట్టుకొని ముగ్గురు పిల్లల సంరక్షణ తానే చూసుకుంటూ ఎన్.టి.పి.సి మేడిపల్లి సెంటర్ లో కూరగాయలు అమ్ముకొని జీవనాన్ని వెళ్ళదీస్తుంది. వేసవి తాపాన్ని తట్టుకోలేక పడుతున్న అవస్థను చూసి యధావిధిగా కూరగాయలు అమ్ముకొనుటకు నీడ ఉండాలనే మంచి ఆలోచనతో తాజా మాజీ కార్పొరేటర్ సనా ఫకృద్దీన్ చేతులమీదుగా కూరగాయల అమ్మకు గొడుగు అందజేశారు. కూరగాయల అమ్మ చంద్రకళ మాట్లాడుతూ ఎండలో కూరగాయలు అమ్ముకుంటుంటే కూరగాయలు త్వరగా వాడి పోయేవని, తద్వారా కొంత నష్టం వాటిల్లేదని, వేసవి తాపాన్ని తట్టుకోలేక నాకు ఎండ దెబ్బ తగిలి లేదని తెలిపింది. భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇచ్చిన పెద్ద గొడుగు వల్ల వీలైనాన్ని కూరగాయలు అమ్ముకోవడానికి, ఎండ బారి నుండి రక్షణ పొందడానికి ఉపయోగకరంగా ఉంటుందని, నా దీన పరిస్థితిని అర్థం చేసుకొని గొడుగు అందజేసిన భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు మహేష్, పల్లికొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్పీ సమావేశంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

శంషాబాద్ నోవోటెల్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.. లిఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పథకం, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు చర్చించారు రామగుండం అభివృద్ధిపై మక్కాన్సింగ్ సీఎంతో ప్రత్యేకంగా చర్చించారు.

## ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకుని కపాడింది -తోలి సిఎం కేసీఆర్

**బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు ఆటోడ్రైవర్ల 50 వేల విరాళం**

**రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ ఎన్ టి పిసి. ఏప్రిల్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం లోని ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకుని కపాడింది తోలి సిఎం కేసీఆర్ ఆని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు.రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ కి బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ వేముల మారయ్య ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ పరిధిలోని వివిధ అడ్డాల నాయకులు, సభ్యుల సహకారంతో ఈనెల 27వ తేదీన ఎల్కతుర్తి లో జరిగే కెసిఆర్ బహిరంగ సభకు 50వేల రూపాయాలు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అయ్యాకా ఆటోవాలాల పరిస్థితి అగం అయ్యిందన్నారు. కేసీఆర్ నాయకత్వం లో 10 ఎళ్లు సకల వర్గాలు సంతోషంగా జీవించారని గుర్తుచేశారు.రామగుండం నియోజకవర్గం లోని ఆటోవాలాలు అందరు బిఅర్ఎస్ పార్టీ 25 ఎళ్ల పండుగకు హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు నీలారపు రవి రేణిగుంట్ల సురేష్ ఆయుధాల సదానందం పసుపుల విజయ్ కుమార్ మాతంగి సురేష్ కనుకుంట్ల రాజేందర్ రమేష్ నారమళ్ళ అనిల్ నేతగాని శ్రీనివాస్ అన్నారపు నరేందర్ రాచర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు .

# పిల్లల భవిష్యత్ కోసం మెరుగైన పథకం..

## వాత్సల్యతో వచ్చే లాభాలెన్నో..!



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాలు సగటు మధ్యతరగతి కుటుంబాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లల చదువుల ఖర్చులు తల్లిదండ్రులు ఆలోచిస్తే ఆందోళన చెందుతున్నారు. ఖర్చులు ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ ఎలా? అని ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భవిష్యత్ అవసరాలకు ఇప్పటి నుంచే పొదుపు చేసుకునే ఓ కొత్త పథకం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల వాళ్లు తమ పిల్లల భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో పొదుపు చేయడంలో తరచుగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం గత సంవత్సరం వినూత్నమైన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించింది. ఖాతాదారులకు నెలవారీ పొదుపును అలవాటు చేయడంతో పాటు వారి పిల్లల భవిష్యత్‌ను ఈ పథకం ద్వారా మెరుగుపర్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పొదుపు-కమ్-పెన్షన్ పథకాన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఆర్‌డీఏ) నియంత్రిస్తుంది. ఈ పథకంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయవచ్చు. అలాగే పిల్లలకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత విద్య, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించేలా ఈ స్కీమ్‌ను రూపొందించారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వాత్సల్య (ఎన్‌పీఎస్ వాత్సల్య) అనేది ఒక నెలవారీ కాంట్రిబ్యూటరీ పథకం. ఇది తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డబ్బు ఆదా చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు గరిష్ట పరిమితి లేకుండా నెలకు కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఇది తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన పొదుపు అలవాటును పెంపొందించడానికి సహాయ పడుతుంది. ఆ పొదుపు చేసిన సొమ్మును భవిష్యత్తులో వారి విద్య కోసం ఈ డబ్బును ఉపయోగించుకోవచ్చు. మీ పిల్లలకు బిడ్డకు 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఆ ఖాతాను సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా సులభంగా మార్చుకోవచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా 18 ఏళ్లు నిండిన తేదీ నుంచి మూడు నెలల్లోపు కొత్త కేవైసీని పూర్తి చేయాలి.మీరు మీ మైనర్ పిల్లల కోసం సులభంగా, త్వరిత ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను తెరవవచ్చు.అధికారిక ఎన్‌పీఎస్ వెబ్‌సైట్‌కి వెళ్లి, ఎన్‌పీఎస్ వాత్సల్య కోసం మూడు సీఆర్ఏలలో ఒకదానిని ఎంచుకోవచ్చు. ప్రోటీన్, కిఫిన్ టెక్, సీఏఎంఎస్ ఎంపికల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. మీరు సీఏఎంఎస్ ట్యాబ్‌పై క్లిక్ చేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తే కొత్త ట్యాబ్ ఓపెన్ అవుతుంది. ఎన్‌పీఎస్ వాత్సల్య(మైనర్) కింద పేరు, పుట్టిన తేదీ, సంరక్షకుడి పేరు, సంరక్షకుడి పాన్, సంరక్షకుడి పుట్టిన తేదీ, సంరక్షకుడి ఈ-మెయిల్ ఐడీ, సంరక్షకుడి మొబైల్ నంబర్‌తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి అన్ని వివరాలను నింపిన తర్వాత దిగువన ఉన్న ఓపెన్ ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతా ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. ఈ ఖాతా మైనర్ పేరుతో తెరుస్తారు. ముఖ్యంగా ఆ వ్యక్తికి 18 ఏళ్లు వచ్చే వరకు వారి సంరక్షకుడి ద్వారా నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ అంతటా మైనర్ ఏకైక లబ్ధిదారుడిగా ఉంటారు.

# బిజినెస్

## ఉన్నోడికి.. లేనోడికి ఇదొక్కటే తేడా..

## తెలుసుకోకుంటే మీరెప్పటికీ పేదవారే..



డబ్బు సంపాదించడమెలా అని గూగుల్ లో వెతికితే మొదటి స్థానంలో మనకు కనిపించేది ఈ పుస్తకమే. 2002లో రాబర్ట్ డి. కియోస్కి అనే రచయిత రాసిన ఈ పుస్తకం ఇప్పటి వరకు 46 మిలియన్ కాపీలు అమ్ముడైంది. ప్రపంచవ్యాప్తంగా 109 దేశాలలో 51 వేర్వేరు భాషల్లోకి అనువదించారు. తెలుగులోనూ ఉంది.. ప్రపంచంలో డబ్బున్నవారు మరింత ధనికులుగా పేదవారు నిరుపేదలుగా మారిపోతునే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా డబ్బు సంపాదించే మార్గాల కోసం మనిషి అన్వేషిస్తూనే ఉన్నాడు. అసలింతకీ డబ్బు సంపాదించడం ఎలా? డబ్బు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? అనే విషయాలను రిచ్ డాడ్ పూర్ డాడ్ అనే పుస్తకంలో వివరించారు. మరి అలా అయితే ఈ పుస్తకం చదివిన వారంతా ధనవంతులవుతున్నారా? అని మీకు సందేహం కలగవచ్చు. ఈ పుస్తకంలోని అసలు సారాంశాన్ని గ్రహించగలిగితే డబ్బును తేలికగా సంపాదించడమెలాగో మీకే తెలుస్తుంది. రిచ్ డాడ్ పూర్ డాడ్ లో ఉన్న సీక్రెట్స్ ఏంటో క్లుప్తంగా తెలుసుకోండి.. నిజానికి ఈ పుస్తకం చదివిన వారంతా ధనికులేం అయిపోరు. ఇందులో రచయిత చెప్పాలనుకున్న అసలు సారాంశాన్ని అర్థం చేసుకోగలగాలి. తద్వారా మీకున్న అన్ని ప్రశ్నలకు సమాధానం దానికదే దొరుకుతుంది. ధనవంతులు కావాలంటే డబ్బు సంపాదించాలనే అపోహను ఈ పుస్తకం పటాపంచలు చేస్తుంది. కష్టపడి పనిచేస్తేనే కనకవర్షం కురుస్తుందా అనే సందేహాలను కూడా ఇందులో వివరణ ఉంది. రాబర్ట్ తెలిపిన వివరాల ప్రకారం. మీ ఆర్థిక పరిస్థితి మీ తెలివితేటల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయం అర్థం చేసుకోలేకపోతే మీరెప్పటికీ పేదవారుగానే ఉండిపోతారు. మధ్యతరగతి వ్యక్తి డబ్బు ఉన్నా మధ్యతరగతి జీవితానికే అంకితమైపోతాడని చెప్తాడు. ఇందులో ధనిక, పేద వర్గాల వ్యక్తుల మనస్తత్వాన్ని వివరించారు. పేద మధ్యతరగతి వారు బాధ్యతలను స్వీకరిస్తారు. తెలివైన వ్యక్తులు మాత్రమే డబ్బును సంపాదించగలరని అంటాడు. అంటే ఎవరైతే కూడబెట్టిన ధనాన్ని పెట్టుబడి రూపంలో ఖర్చు చేయరో వారు ఎప్పటికీ పేదవారిగానే ఉంటారంటాడు. ఉదాహరణకు స్టాక్స్, బాండ్లు, రియల్ ఎస్టేట్ మొదలైన వాటిలో పెట్టుబడి పెట్టి మళ్లీ దాని ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించగలవాడే ఎప్పటికైనా ధనవంతుడు కాగలడని రచయిత చెప్తాడు. ఇలా తన దగ్గరున్న డబ్బును బాధ్యతలు తీర్చుకోవడానికి కాకుండా సరికొత్త పెట్టుబడుల కోసం దారులు వెతికే వాడే తెలివైన వ్యక్తులని పేర్కొంటాడు. కేవలం ఈ పుస్తకాన్ని చదివి దగ్గరుంచుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. దాని గురించిన పరిశోధన చేయాలి. సంక్షిప్తంగా చెప్పాలంటే మీరు ఒక స్టాక్ మీద పెట్టుబడి పెట్టాలనుకుంటే దానిని మీ కంపెనీగా భావించాలి అంటే మీరు ఆ కంపెనీలో పెట్టుబడి పెడితే, మనకు ఎలాంటి వృద్ధి వస్తుంది, కంపెనీ డెవలప్మెంట్ ఎలా ఉండబోతుంది, భవిష్యత్తులో ఆ కంపెనీ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోంది అనే విషయాలపై రీసర్చ్ చేయాలి. ఈ పరిశోధన చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!



దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ కొంతమందికి ఇది హాని చేస్తుంది. దానిమ్మ పండు ఎవరు తినకూడదో ఇప్పుడు చూద్దాం. దానిమ్మలో విటమిన్ , మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి.దానిమ్మతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..! కానీ వీళ్లు పొరపాటున కూడా తినకూడదు ఎందుకంటే..? దానిమ్మ రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ఎముకల ఆరోగ్యం, రక్త ప్రసరణకు సహాయపడుతుంది. కానీ దానిమ్మ కొంతమందికి దుష్ప్రభావాలను కలిగిస్తుంది. దానిమ్మ తింటే ఎవరికి నష్టం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. మీకు అలెర్జీ సమస్యలు ఉంటే దానిమ్మపండు తినకూడదు. దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. చర్మ సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండు తిన్న తర్వాత చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మను తినకూడదు. దానిమ్మ చల్లదనాన్ని ఇస్తుంది. అదే విధంగా రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. తక్కువ రక్తపోటు కోసం మందులు తీసుకునే వ్యక్తులు దానిమ్మ తినడం వల్ల హాని కలుగుతుంది. ఎందుకంటే అందులోని పదార్థాలు ఔషధంతో ప్రతిస్పందిస్తాయి.అధిక రక్తపోటుధిక రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు తింటే రక్తపోటు పెరుగుతుంది .కిడ్నీ సమస్యలుకిడ్నీ సమస్యలతో బాధపడే వారు దానిమ్మ పండును తీసుకుంటే మరింత తీవ్రమవుతుంది. థైరాయి డ్‌జిథైరాయిడ్ సమస్యలు ఉన్నవారు దానిమ్మపండు తింటే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.మధుమేహంమధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దానిమ్మ తినకూడదు. ముఖ్యంగా షుగర్ ఎక్కువగా ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. దానిమ్మలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచే అవకాశం ఉంది.అజీర్తి అజీర్ణ సమస్యలతో బాధపడేవారు దానిమ్మ పండ్లను తింటే కడుపు ఉబ్బరంతో అసౌకర్యం కలుగుతుంది. దానిమ్మపండులో ఉండే శీతలీకరణ స్వభావం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు.





## కివి పండ్లతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

### ఈ పండ్లలో ఎన్ని పోషకాలు ఉన్నాయో తెలుసా..?

కివి పండ్లు ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందిన పోషకాలు అధికంగా ఉండే పండు. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కివి పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది. కివీ పండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఆ ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తుంది. ఇది సిఫార్సు చేయబడిన రోజువారీ విటమిన్ సి లో 230 శాతం కలిగి ఉంది. ఈ పండు ప్రతి కొరుకులో రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలతో నిండి ఉంటుంది. కివీలో రక్తపోటును తగ్గించే లక్షణాలను కలిగి ఉంది. ఆరోగ్యకరమైన రక్తపోటును నిర్వహించడానికి సహాయపడటం ద్వారా విటమిన్ సి ని అందించడం ద్వారా కివీఫ్రూట్ స్ట్రోక్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కివీలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఫైబర్ మలబద్ధకం, అనేక రకాల జీర్ణశయాంతర సమస్యలు, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆస్తమాకు కివి కివీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొంతమంది ఆస్తమా రోగులలో శ్వాస సంబంధిత లక్షణాలను తగ్గించడంతో సంబంధం కలిగి ఉంది. ఇది ముఖ్యంగా పిల్లలకు వరం.. వారు కివి వినియోగం ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నట్లు కనిపిస్తారు.కంటి ఆరోగ్యం ఇతర ఆరోగ్యకరమైన విటమిన్, కెరోటినాయిడ్స్ కంటి వ్యాధిని నివారించడానికి మొత్తం కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి.

## ఉదయాన్నే ఈ ఆకులను నమిలితే ఎన్ని ప్రయోజనాలు తెలుసా..?

తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది.. తులసి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె వంటి అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. తులసిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఎముకల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు, నరాల ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఉదయాన్నే తులసి ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం.తులసిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. కాలనుగుణంగా వ్యాధులను నయం చేయడానికి తులసిని మించింది ఏదీ లేదని నిపుణులు చెబుతుంటారు.వర్షాకాలంలో తులసి ఆకులను నమలడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. తులసి ఆకులను నమలడం వల్ల అందులోని పోషకాల వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.తులసి ఆకులను ఉదయాన్నే తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది.తులసిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.ఈ ఆకులు రక్తపోటును తగ్గిస్తాయి. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. తులసి ఆకులను తినడం వల్ల మనసులో ఒత్తిడి తగ్గుతుంది. అలాగే ఆందోళన తగ్గుతుంది.ఈ తులసి ఆకులు దంతాలు, చిగుళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. తులసి ఆకుల రసం లేదా కషాయంతో పుక్కిలిస్తే నోటి దుర్వాసన తగ్గుతుంది.



## ఖమ్మం - మహబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య పేరు పెట్టాలి: వద్దిరాజు..

- రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ వద్దిరాజు





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

తన జీవితం మొత్తం మొక్కలు నాటాడానికే అంకితం చేసిన పద్మశ్రీ దరిపల్లి రామయ్య ధరిత్రి ఉన్నంత కాలం చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇటీవలే మృతి చెందిన వనజీవి రామయ్య కు మంగళవారం రవిచంద్ర నివాళులు అర్పించారు. రెడ్డిపల్లి లోని ఆయన నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. రామయ్య పేరు ఎప్పటికీ గుర్తుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం – మహబూబాబాద్ రోడ్డుకు వనజీవి రామయ్య మార్గ్ పేరుతో నామకరణం చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. ఖమ్మం నుంచి రెడ్డిపల్లి వరకు 8 కిమీ మేర వనజీవి రామయ్య మొక్కలు నాటారని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ చెట్లన్నీ కూల్చేసినందున, మళ్ళీ అదే వరసలో మొక్కలు నాటి.. సంరక్షించి రామయ్య కు నివాళులు అర్పించాలని కోరారు. ఈ విషయం లో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రామయ్య చరిత్ర భావి తరాలకు తెలిసేలా కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా పాఠ్య పుస్తకాల్లో ఆయన చరిత్ర ను ప్రవేశ పెట్టాలని ఎంపీ రవిచంద్ర కోరారు. జిల్లాలో కూడా ఆయన స్మారకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైస్ మిల్లు, డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పరిశీలన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్ )

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో సొసైటీ బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా రెండు కోట్ల రూపాయలు 2020లో సుమారు రెండు ఎకరాల భూమిలో రైస్ మిల్లు నిర్మాణం చేపట్టింది ఏప్రిల్ 13 ఆదివారం నాడు గాలివానకి రైస్ మిల్లు నేలపాలైంది అధికారులు పర్యవేక్షణ లేకపోవడం. కాంట్రాక్టు నిర్లక్ష్యంతో నాసిరకం నిర్మాణం వల్ల సుమారు 70 లక్షల రూపాయలు నేలపాలైనాయి. వారం రోజుల క్రితం ఇదే మండలంలో కేశపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఏడో నెంబర్ పైళ్ల మాధవి వైఫ్ ఆఫ్ మురళి మెట్లు కూలిపోయిన గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన రాజుల సొమ్ము రాళ్లపాలు. ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ పాలైంది ఈనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎంక్వయిరీ కమిటీ వేసి విచారించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రతినిధి బృందం కుర్నవల్లి గ్రామం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు నతనేలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా షబ్బీర్ మియా జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 15 : జిల్లాకేంద్రంలో రఘునాథపల్లి మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ షబ్బీర్ మియా జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు శాలువ కప్పి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలోడిసిసి కార్యదర్శి మంద రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీడికంటి రాజ్ కుమార్,మాజీ ఎంపీటీసీ తూడి శ్రీనివాస్, పెంతల శేఖర్ ఉన్నారు

## మున్నేరు, తీగల వంతెన భూ నిర్వాసితులతో జేసీ భేటీ...

**అన్ని రకాలుగా ఆదుకుంటాం ..సిపిఎం నేతలతో జెసి హామీ..**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్వాసితులు, తీగల వంతెన బాధితులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో చర్చలు జరిపి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 2013 సంవత్సరం ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు ఒక తీరుగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నగరంలోనే ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులకు భూమి ఇవ్వడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి 2013

చట్టం కింద నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకోవైపు తీగల వంతెన కోసం 100 కుటుంబాలు నష్టపోతున్నారు అని వారికి కూడా తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు తీగల వంతెన దాదాపు నయా బజార్ వరుకు రావడంతో అక్కడ చిరు షాపుల యాజమానులు నష్టపోతారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనువాసురావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఎస్ కె ఖాసీం , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15/ వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ యొక్క అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వైరా మండలం, సోమవరం గ్రామం నందు గల శ్రీ కాణిపాకం విగ్నేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నందు సిబ్బందికి, యాజమాన్యానికి మరియు వినియోగదారులకు ఎల్ పిజి గ్యాస్ ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి, కరపత్రాలు పంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా అగ్నిమాపక కేంద్ర అధికారి అమరనేని శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 15: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ పాషా (26)ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ పాషా, అమ పాషా ఇద్దరు అన్నదమ్ములు. జనగామ జిల్లా కేంద్రంలోని చికెన్ సెంటర్ లో ఇద్దరు పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఇద్దరు అన్నదమ్ములు సోమవారం రాత్రి జనగామకు వెళ్లేందుకు వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై గోవర్ధనగిరి బస్టాండు వద్ద బస్సు కోసం ఎదురు చూస్తుండగా, వరంగల్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే కారు అతి వేగంగా వచ్చి ఇద్దరు అన్నదమ్ములను ఢీ–కొంది. ఘటనలో గాయపడిన ఇద్దరు అన్నదమ్ములను చికిత్స కోసం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మహ్మద్ గౌస్ పాషా పరిస్థితి విషమంగా ఉండడంతో మెర గైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం నుండి మంగళవారం హైదరాబాద్కు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి తండ్రి మహ్మద్ అబ్బాస్ ఫిర్యాదు మేరకు అజాగ్రత్తతో అతివేగంగా కారు నడుపుతున్న మాదారపు శబరినాథ్ ను అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావును అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే

**సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ : ఖమ్మం జిల్లాలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. కాగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డివి శంకర్రావు , గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణ లో మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించిన డివి శంకర్రావును భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ పరిధిలోకి వచ్చే ప్రజలు అందరూ బైపాస్ సర్జరీ అయినా కానీ గోల్డ్ మెడల్ కొట్టిన డీవీ శంకర్రావుని ఆదర్శంగా తీసుకుని, తమకు అనారోగ్య సమస్యలు వున్నాయి అని చెప్పి వైద్యుల పర్యవేక్షణ లో రోజూ చేసే వ్యాయామానికి దూరంగా ఉండి మరింత అనారోగ్యం కు గురికావొద్దని తెలిపారు.బైపాస్ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ కొట్టించిన జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని మరియు అసోసియేషన్ సభ్యులను కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా. శివరామకృష్ణ ప్రసాద్, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం టు చర్ల ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలి

**రోడ్డు సమస్య భద్రాచలం ఎమ్మెల్యే కి పట్టదా**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 15 /అక్షరం న్యూస్ : దుమ్ముగూడెం మండలం బుర్ర వేముల గంగోలు మధ్య ఉన్న ప్రధాన రహదారి దగ్గర సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం నుండి చర్ల వెంకటాపురం మండలాల వరకు ఉన్న ప్రధాన రహదారుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని భద్రాచలం నియోజవర్గ స్థానిక ఎమ్మెల్యేను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో తూరుబాక గ్రామం లో ఉన్న ప్రధాన రహదారి దగ్గర ఉన్న వంతెన కూలిపోతున్న స్థానిక ఎమ్మెల్యే అదే విధంగా ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా నెలలు గ డుస్తున్న ప్రతి రెండు మూడు రోజులకు ఒక్కరు రోడ్డు యాక్సిడెంట్లో మరణిస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు భవిష్యత్తులో రహదారుల సమస్య పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక చేస్తున్నాం అన్నారు, మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాలలో ఈ రహధారులకు ఎన్ని నిధులు కేటాయించారు కూడా స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఇసుక ర్యాంపులకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇవ్వడం రోడ్లు పాడైపోయినప్పుడు పట్టించుకోపోవడం ప్రజలు చాలా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం అసలు ఉన్నట్టా లేనట్టా అంటే ఎందుకు పట్టించుకోవట్లేదు అని నెలకు 5 నుండి 6 మంది రహధార్లు గుంతలు ఉండడం వల్లనే ప్రమాదం జరిగి చనిపోతున్నారని గుర్తు చేశారు, మంత్రులు కూడా జోక్యం చేసుకోవాలని గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రకు పోయిన ప్రాంతం మాకు ఇస్తే మేము బాగు చేస్తామని అన్నారు మన తెలంగాణ ప్రాంతంలో ఉన్న మన రోడ్ల సమస్య పరిష్కారం కావడం లేదు వెంటనే పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ,మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ,కాక కృష్ణ ,సోడె రాంబాబు,పూనెం శోభారాణి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, వర్సా చిన్నారావు, తెల్లం ధర్మయ్య, కల్లూరి దేవి, కొమరం చంటి, పాయం హరిబాబు, కనకారావు, పెనుబల్లి ప్రసాద్,ఉబ్బా చిన్నారావు, అహ్మద్ హుస్సేన్,కొర్స నాగరాజు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రైతులను రాజును చేశారు..
# రేవంత్ రైతులను మోసం చేశారు..






- దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్...
- కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ లో
- లక్షల బస్తాలు ధాన్యం తడిసిన కనికరం లేదు..
- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు...
- బస్తాల కాడ రాజకీయం తగదు..
- ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే
- పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం...
- ఎకరాకు రూ. 20,000 నష్టపోయారు ఇవ్వాలి..
- కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ ,
- తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల
- బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన సండ్ర...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 /తల్లాడ (అక్షరంన్యూస్)

అకాల వర్షంతో తడిచిన మొక్కలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ శివాలయం వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు,అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు.

తదనంతరం సండ్ర మాట్లాడుతూ...తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు..బస్తాలు ఇవ్వకపోవడం,ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిలర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే నేడు ఈ పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే

లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కాళీ గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని, మండలంలో ఒక గ్రామంలో ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వారు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని, విమర్శించారు.

కేసీఆర్ ప్రభుత్వము హయాంలో చెన్నై నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు..

రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు, ధాన్యం బస్తాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్లల్లో మంచి రాజకీయాలు చేస్తున్నారని ఎన్నడూ లేని విధంగా రైతులపై కక్షగా చెబుతున్నారని ఆరోపించారు.

కనీసం కలెక్టర్ కానీ జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి. మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోగోలు లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు

కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,

కల్లూరు,తల్లాడ మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెదకంటి రామకృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, సీఎచ్ కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, వాసిన నారాయణరావు, గంగవరపు. శ్రీనివాసరావు, కళ్యాణపు కొండలరావు, నందిగాం ప్రసాద్, రాఘవులు, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, బారిష్టర్, షరాబు వెంకటేశ్వరావు, వీరకృష్ణ, నాగయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు,పుల్లయ్య బంజార, గొల్లగూడెం గ్రామ రైతులు, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు అంబేద్కర్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం..





**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని ప్రారంభించిన టిజిఐడిసి చైర్మన్ విజయబాబు..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికే మార్గదర్శకుడుగా, స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. సోమవారం కామేపల్లి మండలం లోనీ పెంజరమడుగు గ్రామంలో ఆయన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మువ్వా విజయబాబు ఈ మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయింది అని, ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అని పిలుపునిచ్చారు. ఆ మహనీయుడు రచించిన రాజ్యాంగం వల్లే ఈనాడు వ్యవస్థలన్నీ ఆ రాజ్యాంగానికి లోబడి నడుస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ న్యాయం సమానత్వం హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ మార్గదర్శనాన్ని అనుసరిస్తూ పని చేస్తోందని, దేశ ప్రజల హక్కులను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ హెర్ ఫర్ కమిషనర్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చరణ్ రెడ్డి, కామేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 15: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 27న వరంగల్ లో జరుగనున్న కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కుర్చపల్లి, అయ్యవారిగూడెం, గోవర్ధనగిరి, కోమల్ల, మల్లంపల్లి, శివాజీనగర్ గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల కుమార్, ముసిపట్ల విజయ్, లోక్కుంట్ల సృజన్, దోనికెల రమాదేవి,దు బ్బాక హరీష్, ఎడ్ల బాలరాజు, తిప్పారపు రమ్య, మమత, పార్నంది కొమురయ్య, మంచాల రాజయ్య, సదానందం, వెంకటయ్య, యాదగిరి, స్వామి. మేకల మురళి, సుమన్, రవి, రాములు, మల్లేష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ పేగు బంధం.


- ఆశ చూపి మోసం చేసింది కాంగ్రెస్..
- కార్యకర్తలకు అండదండగా ఉంటా..
- బి ఆర్ఎస్ రజితోత్స సభకు భారీగా తరలి రండి.
- మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 /వైరా (అక్షరంన్యూస్)

వైరా: తెలంగాణ ప్రజలకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆశ చూపి ప్రజలను మోసం చేసిందని ఆరు స్కీములు అమల్లో ప్రభుత్వం పూర్తిగాఫలమైందని ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ప్రజలను మరిచిపోయిందని వైరా మాజీ శాసనసభ్యులు మదన్లాల్ పేర్కొన్నారు వైరాలోని శ్రీ నికేతన్ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఈనెల 27వ తేదీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించి ముఖ్య నాయకులు కార్యకర్తల సమీక్ష సమావేశం బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి

మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండవాళ్ళ కోటేశ్వరరావు బానోతు మదన్లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కేసిఆర్ స్థాపించిన బి ఆర్ఎస్ పార్టీతో పేగు బంధం ఉందని దాన్ని ఎవరు విడదయ లేరని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్ అన్నారు గత ఓటమిని పీడకలగా మరిచిపోండని కార్యకర్తలకు సూచించారు ప్రజలు ఆశాజీవులని ప్రజలకు ఆశ చూపి తీర్చకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసింది అని అన్నారు 60 లక్షల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని ఈ సందర్భంగా వారు తెలిపారు భూమ్మీద ఎవరు శాశ్వతం కాదని నీతివంతమైన పరిపాలన అందించే నాయకుడు మన కండగా ఉన్నాడని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వార్థపరులు అవకాశాలను బట్టి పార్టీలు మారిన నిజమైన కార్యకర్తలు నాయకులు పార్టీకి అండగా ఉన్నారని జరిగిపోయిన నష్టం గురించి ఆలోచించవద్దు అని గుడ్డి నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఓటు వేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎన్నో అవమానాలు త్యాగాలు 67 రకాల పోరాటాలు ఫలితంగా ఢిల్లీ పెద్దల మెడలు ఉంచి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన పిలుపుమేరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంత ఉందన్నారు ప్రస్తుతం జరుగుతున్న పాలన కెసిఆర్ సుపరిపాలన గూర్చి నేటికీ ప్రతి ఇంట్లో చర్చి జరుగుతుందని రక్తం బొట్టు కూడా ఉద్యమ కాలంలో చింది నేల మీద పడకుండా ప్రజా ఉద్యమాన్ని ప్రజాస్వామ్యంగా నడిపిన మహానుభావుడు కేసీఆర్ అని అన్నారు. అభివృద్ధి సంక్షేమం మాటల్లో కాకుండా చేతలు చూపించిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు గ్రామ మండల కమిటీ నియామకాలు అదేవిధంగా పార్టీ సభ్యత్వాలు త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని 1960 నుండి తెలంగాణ ఉద్యమం ప్రస్థానం నుండి 2001 మొదలైన కెసిఆర్ నినాదం నీళ్లు నిధులు నియమాకాలతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమ ఉద్యమ పోరాటం 2014 రాష్ట్రాన్ని సిద్ధించటంతో పదేళ్లు కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని దేశం లోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉండేదని కాంగ్రెస్ ఆరు గ్యారంటీతో అధికారంలోకి వచ్చి పథకాలను నీరుగార్చి అందకుండా మభ్య పెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు రాష్ట్రంగా ఈ నెల 27వ తేదీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరగబోయే రజదోత్సవ మహాసభకు ప్రణాళిక బద్ధంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి నాయకులు డాక్టర్ కాప మురళీకృష్ణ కట్టా కృష్ణార్జున రావు ముళ్ళపాటి సీతారాములు మాదినేని సునీత బానోత్ సక్కుబాయి సామినేని శ్రీనివాసరావు అయినాల కనక రత్నం మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని లక్ష్మణ్ పుప్పాల అనంతరామయ్య కొమిరినేని వెంకటేశ్వరరావు బట్ట భద్రయ్య మేదరమెట్ల రాము వల్లభి శీను దొంత బోయిన వెంకటేశ్వర్లు నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న వైరా పోలీస్..

**గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించిన హెడ్ కానిస్టేబుల్ జలీల్, జానీ.**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలోని ఎన్ వి ఎస్ గార్డెన్ సమీపంలో ఉంటున్న దంపతులు ఇంట్లో ఘర్షణ పడటంతో భర్త భార్యపై దాడి చేయగా తలకి తీవ్రమైన గాయం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్ కి రాగా.. రక్తస్రావంతో మహిళను చూసిన వెంటనే హెడ్ కానిస్టేబుల్ జలీల్ స్థానిక ఆస్పత్రికి తరలించాడు..

## నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వహించాలి

**డాఎల్.భాస్కర్, జిల్లా వైద్యశాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 15 /అక్షరం న్యూస్ : పట్టణం లోని మారుతి నర్సింగ్ కళాశాలలో జరిగిన 'థ్యాంక్స్ గివింగ్' %డ% ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా?ఎల్. భాస్కర్ మాట్లాడుతూ. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావం, బాధ్యతతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని, నైపుణ్యత పెంచుకుని విదేశాలకు వెళ్ళుటకు నర్సింగ్ విద్యార్థినులు చొరవ చూపాలని ఆయన తెలియజేశారు. క్యాంపస్ సెలక్షన్స్లు 45 మంది విద్యార్థులు ఎంపికైనారు.

ఈ సందర్భంగా మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాఎఎస్.ఎల్.కాంతారావు మాట్లాతూ బిఎస్సీ(నర్సింగ్) కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించి, 45 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ నందు 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. మరియు భాస్కర మెడికల్ హాస్పిటల్ హైదరాబాద్లో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపినారు.అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతంలోని అతి నిరుపేద కుటుంబాల నుండి వచ్చి నర్సింగ్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాఎఎస్.ఎల్.కాంతారావు కి, కళాశాల యాజమాన్యానికి, కిమ్స్ హాస్పిటల్, భాస్కర హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డా?ఎస్. ఎల్. కాంతారావు, డా? బి.సుబ్బరాజు, ఎస్ఎన్వి రామారావు, డాఎయం.వి. కోటిరెడ్డి, డాఎపుల్లయ్య, డాఎ చైతన్య డిప్యూటీ డిఎం %డ% హెచ్వి, డాఎసంతోష్, డాఎ పి. రాజశేఖర్, టి. సిద్దులు, సీతారామిరెడ్డి, గోళ్ళ భూపతిరావు, చావా లక్ష్మీనారాయణ, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, వి.కామేశ్వరరావు, రాజు, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2018 ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ చెల్లించాలి

**బుటారి రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ : ఫిబ్రవరి 2025 నెలలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింపబడిన డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ లో ట్రెజరీ సైట్ లో ఉపాధ్యాయుడి పేరు, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసి డ్రాయింగ్ ఆఫీసర్లు వారికి రెన్యుమరేషన్ చెల్లింపబడునట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు సంబంధిత డ్రాయింగ్ అధికారులకు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు మాట్లాడుతూ టీపీటీఎఫ్ ప్రాతినిధ్యం వలన రాష్ట్ర విద్యాశాఖ మరియు ట్రెజరీ అధికారులు కాంట్రాక్టు ఉపాధ్యాయుల రెన్యుమరేషన్ చెల్లింపును ట్రెజరీ సైట్ లో ఎనేబుల్ చేయడం జరిగిందని, ట్రెజరీ ఫార్మ్ 58 లో బిల్ చేయాలని తెలిపారు.

ప్రస్తుత పాలకులు ఎన్నికల సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలుపరచకపోవడం, సమస్యల పరిష్కారమునకు ఉద్దేశించబడిన మంత్రివర్గ ఉప సంఘం తన విధులను విస్మరించడం, గత ప్రభుత్వం విధానాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం లాంటి చర్యల మూలంగా రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ప్రకటించుకున్న పోరాట కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఉద్యోగులను ఆర్థికంగా కృంగదీస్తున్నారని, భవిష్యత్తు అవసరాలకొరకు తాము పొదుపు చేసుకొని దాచుకున్న సొమ్మును కూడా సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలపై కూడా కార్యచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ కెచ్చల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలేబోయిన గంగరాజు, సనప కృష్ణబాబు, వాంకుడోత్ సరియా, బూరుగు హనుమంతు లు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం..




**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ :- తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం- ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝూమున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం

2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో మురిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది.

ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకొని , భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్థాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

## అకాల వర్షానికి తడిసిన వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి డి. పుల్లయ్య వ్యవసాయాధికారి మయాన్ మాంజుఖాన్




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 /వైరా (అక్షరంన్యూస్)

ఆదివారం రాత్రి అకాల వర్షానికి భారీ గాలులకు, వరి, మిర్చి, మొక్క జొన్న,మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వైరా మండల పరిధిలోని పూసలపాడు గొల్లపూడి గ్రామాలలో జిల్లా వ్యవసాధికారి డి. పుల్లయ్య, వైరా మండల వ్యవసాయాధికారి మయాన్ మాంజుఖాన్ తో కలిసి మంగళవారం నేల వాలిన, నేల రాలిన వరి పొలాలను పరిశీలించారు. రైతులతో కలిసి నష్ట పోయిన పొలాల వెంట తిరిగి పరిశీలించారు. గొల్లపూడి గ్రామం లో మండల వ్యవసాయాధికారి మయాన్ మాంజుఖాన్ పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేశారు. మండలం లో 500 ఎకరాలలో వరి రైతులు నష్టపోయారని నిర్ధారించినట్లు తెలిపారు. పూసలపాడు సొసైటీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, కడియాల సతీష్, నరసింహారావు, రాంబాబు, గుండ్ల రాంబాబు, బొల్లినేని రామారావు,బొడ్డు సత్యం, వెంకటేశ్వరావు మేదూరి రామారావు, పోలిమెట్ల బోసు ఏఈ ఓ లు వాసంతి, సైదులు, వెంకట నరసయ్య, రాజేష్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సంఘం ఐటిసి వారిచే గ్రంథాలయ పుస్తకాలు, బీరువా వితరణ

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 15/ అక్షరం న్యూస్ : జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం కు భద్రాచలం మహిళా సంఘం ఐటిసి, సారపాక వారు 25 వేల రూపాయల గ్రంథాలయ పుస్తకాలు మరియు బీరువాని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల రమ అధ్యక్షతన విద్యార్థులకు వితరణ చేసినారు. భద్రాచలం మహిళా సంఘం ఐ టి సి అధ్యక్షులు ఇషా మేడం మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ చదవాలని వారి యొక్క జ్ఞానాన్నిపెంపొందించుకోవాలని తెలియజేసినారు. ఐటీసీ మేనేజర్ చంగల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మంచి వ్యక్తిత్వానికి నైతిక విలువలు పెంపొందించుకోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మహిళా సంఘం కార్యదర్శి అల్లాసింగు మహిళా సంఘం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వరంగల్ సభకు భద్రాద్రి పట్టణం నుండి అధిక సంఖ్యలో కదలాలి..

- పట్టణంలో ప్రతి వార్డులో 27న గులాబీ జెండా ఎత్తాలి.
- మండల పార్టీ అనుబంధ రంగాల సమావేశంలో రావులపల్లి.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 15 /అక్షరం న్యూస్ : 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభ వరంగల్ జరుగుతుందని పట్టణం నుండి వరంగల్ కు అధిక సంఖ్యలో శ్రేణులు కదలి రావాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అనుబంధ రంగాల కమిటీల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ 27వ తేదీన భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో కార్యకర్తలు గులాబీ జెండా ఎత్తి వరంగల్ కు బయలుదేరారని.

తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు...అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూచరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వరంగల్ సభ జరగబోతుందని..గులాబీ కార్యకర్తలకు ఇది ఒక పండుగ వాతావరణంలో.. తెలంగాణ ప్రజల సొంత పార్టీ సభకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు... ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మండల పార్టీ నాయకులు కాపుల సూరిబాబు,మోరాల డానియల్ ప్రదీప్, గుంజ ఏడుకొండలు,అయినాల రామకృష్ణ,బద్ది బాబి, మోహన్ రావు, రావూరి రవి కిరణ్,జక్కం గోపి, ఇమంది నాగేశ్వరరావు, పసుపులేటి రమేష్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ఏలూరి ప్రియాంక, తెల్లం రాణి, సలోమి తదితరులు ఉన్నారు

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ప్రకటించి ప్రారంభం చేయకపోవడంతో నష్టపోతున్న రైతులు..

**కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి..**

**రైతు సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న రాసులు వద్ద నిరసన ..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15/ వైరా (అక్షరంన్యూస్)

వైరా:-ఖమ్మం జిల్లాలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రారంభం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలం గోల్లెన్ పాడ్ గ్రామం లో మొక్క జొన్న రాసులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు , ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో గత ఇరవై రోజులు క్రితం ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయుటకు ప్రకటించారు అని ఆచరణ లో వైరా మండలం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల ప్రైవేటు వ్యాపారులు మొక్కలు కొనుగోలు చేయడం తో ఏప్రిల్ ప్రారంభం కంటే ముందు క్వింటాళ్ల కు రూ 2600 ధర నేడు 2000 కు పడిపోయి రైతులు నష్టపోతున్నారు అని అన్నారు. ఉగాది, రంజాన్ పండుగ అయిన వెంటనే ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తాం అని మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పత్రిక ప్రకటన చేసి కూడా అలస్యం కావడం వల్ల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని అన్నారు, ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులు మొక్కజొన్న రాసులు పోసి ఎదురు చూస్తున్నారు మరోవైపు అకాల వర్షాలు కురిసి రైతులు నష్టపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని లేనిపక్షంలో రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు గ్రామ అధ్యక్షులు వెంపటి రాజా కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రాజేంద్ర ప్రసాద్ కంచర్ల శ్రీనివాసరావు ,శ్రీరామనేని ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

## కొత్త చిత్రాలతో సందడి

**న్యూ ఇయర్ సందర్భంగా పలు ప్రాజెక్టులు**

ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్లు- కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది.

# చిత్రోదయం

## కథ కోసం నానా తంటాలు పడతా: నాగ్ అశ్విన్



'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్టలకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను.
ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా -ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.

# క్రీడోదయం

## 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ



2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై నెగ్గింది. లఖ్‌నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్?ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్‌లో 7వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్‌తో వింజేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్ నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై మ్యాచ్‌లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు. కాగా, ఐపీఎల్?లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

## భారత్- బంగ్లాదేశ మధ్య వన్డే సిరీస

**షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ**



టీమ్‌ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్ లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్‌లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఈ టూర్?లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్ తో టీమ్‌ఇండియా వన్డే, టీ20 సిరీస్?ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్?ల టీ20 సిరీస్?లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్?లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్? పయనమవ్వనుంది. జూన్?లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్‌ఇండియా బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్?, నవంబర్, డిసెంబర్?లో టీమ్‌ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్?లో తలపడనుంది.

భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్

తొలి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)

భారత్- బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్

తొలి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)
రెండో టీ20 మ్యాచ్ - 29 ఆగస్టు (మీర్పూర్)
మూడో టీ20 మ్యాచ్ - ఆగస్టు 31 (మీర్పూర్)

భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్

తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24 వరకు
రెండో టెస్టు- జులై 02 నుంచి -06 వరకు
మూడో టెస్టు- జులై 10 నుంచి- 14 వరకు
నాలుగో టెస్టు- జులై 23 నుంచి- 27 వరకు
ఐదో టెస్టు- జులై 31 నుంచి- ఆగస్టు 04 వరకు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609